




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 23, మార్చి 2026 16 పేజీలు


2 లో..

# నీటి వృథాతో మానవ.. మనుగడకు ముప్పు

**మంత్రి సీతక్క**

**పసరలో సీసీ రోడ్లకు శ్రీకారం**

**నీటిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత**

**గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరం**

**పరిశుభ్రతతోనే ఆరోగ్యకర జీవనం**

**మహిళలకు వ్యాపారాల్లో సువర్ణావకాశాలు**

గోవిందరావుపేట ప్రభాతవార్త

నీటి వృధా మానవ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హెచ్చరించారు. అవసరమైనంత మేరకు మాత్రమే నీటిని వినియోగించాలని ప్రజలకు సూచించారు.ఆదివారం గోవిందరావుపేట మండలం పసర గ్రామంలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పరిశుభ్రత కార్యక్రమాలు ప్రారంభించారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జల మహోత్సవ ర్యాలీలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ పాల్గొన్నారు.



### ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి

భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. చెరువులు, అడవులను సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. రూ.2.70 కోట్లతో అభివృద్ధి పనులు.పసర గ్రామంలో రూ.2.70 కోట్ల వ్యయంతో 54 సీసీ రోడ్ల పనులను ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా ఈ పనులు చేపట్టామని పేర్కొన్నారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత.గ్రామాల్లో చెత్తను



2 లో..

**పెద్దయ్య కుంటకు 80సంవత్సరాల చరిత్ర**

# కుంటను అమ్మేశారయ్యా.. బాబు..?

**వ్యవసాయ భూములకు కుంట నే ఆదారం**

**కుంటను అమ్మడానికి ఏ ఒక్కరి సొత్తు కాదు**

**ఊరు పెద్దలు,కబ్జాదారులు కలిసి కుమ్మక్కు**

**కుంటకు ఇంటి నెంబర్లు,అక్రమ రిజిస్ట్రేషన్లు**

**అడ్డదారిలో చేతులు మారిన కోట్ల రూపాయలు**

వరంగల్ సిటి మార్చి22 ప్రభాతవార్త

వ్యవసాయం సాగు చేయడానికి పెద్దయ్య కుంట పై తాతల కాలం నుండి ఆధారపడి జీవిస్తున్నారు. నక్కలపల్లి లోని పెద్దయ్య కుంట కు దాదాపు 80 సంవత్సరాల చరిత్ర ఆధారాలు ఉన్నాయి. ఆత్మకూరు దేశాయి లకు చెందిన కుంట నక్కలపల్లి గ్రామంలోని వ్యవసాయ భూములకు జీవనాధారం. అలాంటి కుంట నేడు కబ్జాదారుల కోరల్లో చిక్కు కుని కనుమరుగు అవుతుంది. ఊరు పెద్దలు, కబ్జాదారులు కుమ్మక్కై కుంటకు ఎసరు పెట్టారు. ఊరుకు సంబంధించిన పెద్దయ్య కుంట పై హక్కు






2 లో..

# చెత్త నిల్వల పరిష్కారానికి చర్యలు

**మున్సిపాలిటీల్లో చెత్తకుప్పల శాశ్వత పరిష్కారం పై ఫోకస్**

**ప్రణాళిక సిద్ధం చేస్తున్న సిడిఎంఏ**

**చెత్త నిల్వలు లేకుండా చర్యలు**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త

మున్సిపాలిటీల పరిధిలో జనాభా పెరుగుతుంది. గ్రామాల్లో పనులు దొరకక ఎంతోమంది పట్టణాలకు ఉపాధి నిమిత్తం వలస వెళ్తున్నారు. పట్టణాల్లో ఉండి ఏదో ఒక పని చేసుకుని సంపాదించుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. దీంతో పట్టణాల్లో నివసించే జనాభా రోజురోజుకు పెరుగుతుంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజల అవసరాలు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మున్సిపాలిటీలలో ఉన్న డంపింగ్ యార్డుల్లో చెత్త కుప్పలుగా పేరుకుపోతుంది. చెత్తను కొంత మొత్తంలో మాత్రమే శుద్ధి చేస్తున్నారు. కానీ పెద్ద మొత్తంలో చెత్త నిల్వలు

## నీటి వృధాతో మానవ మనుగడకు ముప్పు

### మొదటి పేజీ తరువాయి..

విచ్చలవిడిగా వేయకుండా చెత్తకుండీలు వినియోగించాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులను గౌరవించాలని స్పష్టం చేశారు. మహిళలకు ఆర్థిక బలోపేతం. మహిళా సంఘాలకు రుణాలు అందించి వ్యాపారాలు చేయడానికి ప్రభుత్వం ప్రోత్స హిస్తున్నట్లు తెలిపారు. గేదెల పెంపకం ద్వారా పాల ఉత్పత్తి పెంచి ఆదాయం సాధించాలని సూచించారు. విద్యార్థులకు ఆహార పథకాలు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్పా హారం, మధ్యాహ్న భోజనం, పాఠశాల విద్యార్థులకు పాలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ఇందిరమ్మ బీమా – రూ.5 లక్షల సహాయం. ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఇందిరమ్మ బీమా ద్వారా రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు తెలిపారు. అర్హులకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. త్రాగునీటి సమస్యకు ముందస్తు ప్రణాళిక. ఏప్రిల్, మే నెలల్లో త్రాగునీటి కొరత తలెత్తకుండా బావులు, ట్యాంకర్లు, ట్రాక్టర్ ట్యాంకుల ద్వారా నీటి



సరఫరాకు ముందస్తు చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి, జల మహోత్సవ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా పంచాయతీ అధికారి కే వెంకటయ్య, అర్డబ్ల్యూఎస్ ఈ ఈ మాణిక్యరావు, డిప్యూటీ ఈ ఈ సునీత, పసర సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ సప్పిడి సంజన, ఎంపీఓ సుమలత, కార్యదర్శి శరత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు చింత క్రాంతి, కిరణ్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, పులిగుజ్జు వెంకన్న, బుర్ర సురేందర్ గౌడ్, సూది రెడ్డి జనార్దన్ రెడ్డి, గణపాక సుధాకర్, దీపక కృష్ణ, పంగ శీను, తండా రవి, కాడబోయిన రవి, తుడుసు కుమార్, అంగన్వాడి టీచర్లు, పసర గ్రామ మహిళా సంఘాల మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కుంటను అమ్మేశారయ్యా..బాబు..?

### మొదటి పేజీ తరువాయి..

పత్రం సంపాదించి కబ్జాదారుల కు దారాదత్తం చేశారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 28ఎకరాల పై చిలుకు భూమి ని కొల్లగొట్టేందుకు పక్కా ప్లాన్ చేశారు. కుంట కు ఇంటి నెంబర్లు సృష్టించారు. అక్రమ రిజిస్ట్రేషన్ల కు అధికారులు వత్తాసు పలికారు. దానితో కోట్ల రూపాయలు అడ్డదారిలో చేతులు మారాయి. కాని కుంట ను అమ్మడానికి ఏ ఒక్కరి సొత్తు కాదని, అది ఊరు బతుకుదెరువు కు సంబంధించిన జీవనాధారం అని బాధితులు అన్నారు. అలాంటి పెద్దయ్య కుంట తాతల కాలం నుండే ఊరు లోని ప్రతి కుటుంబానికి చెందిన ఆస్తి. దాని కోసం ఎంత దూరమైనా సరే వెళ్తామన్నారు. బాధిత రైతు కుటుంబాలు కుంట కాపాడాలని పలువురిని వేడుకుంటున్నారు. 1954 లోనే రెవెన్యూ రికార్డుల్లో పెద్దయ్య కుంభిలా వరంగల్ మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన పెద్దయ్య కుంట 1954 సంవత్సరం లోనే రెవెన్యూ రికార్డుల్లో ఉందన్నారు. ఆత్మకూరు దేశాయి లకు చెందిన పెద్దయ్య కుంట నక్కలపల్లి గ్రామంలోని వ్యవసాయానికి పెద్ద దిక్కుగా ఉండేదన్నారు. అలాంటి కుంట కాలక్రమేనా, కొన్ని సంఘటనల రీత్యా నక్కలపల్లి గ్రామంలోని కొంత మంది పేర్ల మీదికి రికార్డు నమోదు జరిగిందని తెలిపారు. సర్వే నెంబర్ 4 లో దాదాపు 28 ఎకరాల పై చిలుకు భూమి పై కొంత మంది పట్టాదారు లుగా అప్పటినుండి కొనసాగుతున్నారని అన్నారు. ఊరు పెద్దలు అని నమ్మి నందుకు నిండా ముంచారని తెలిపారు. కబ్జాదారుల తో కుమ్మక్కు అయి కుంట కు ఎసరు పెట్టి వ్యవసాయ కుటుంబాల నోట్లో మన్ను కొట్టారని వాపోతున్నారు. వానాకాలం వస్తే కుంట నిండి పోతున్న, వ్యవసాయ భూములకు చుక్క సాగు నీరు లేకుండా చేస్తున్నారని మండిపడుతున్నారు. అలాంటి కుంట ను కబ్జా చేసేందుకు అధికారులు వత్తాసు పలకడం జరిగిందని అంటున్నారు. ఇంటి నెంబర్లు సృష్టించి, అక్రమ రిజిస్ట్రేషన్ల కు తెర లేపారని వెల్లడించారు. కుంట భూములను పట్టాదారుల నుండి రిజిస్ట్రేషన్ చేసుకుని, ఇంటి నెంబర్ లతో గజాల లో అమ్మడం కొస మెరుపు అన్నారు. దాని తో దాదాపు 4 కోట్ల రూపాయలు అడ్డదారిలో చేతులు మారాయని బాధిత రైతు కుటుంబాలు బాహాటంగానే చెబుతున్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం గ్రామస్తులు కోర్టు మెట్లు ఎక్కినట్లు తెలిపారు. కాని ఎక్కువ కాలం కేసు నడవ లేదని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న మని అన్నారు. అప్పటి నుండి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, ప్రజావాణిలో వినతిపత్రం ఇస్తూ కుంటను కాపాడు కోవడానికి కాళ్ళు అరిగేలా తిరుగుతున్నామని అన్నారు. సంబంధిత అధికారులు న్యాయం చేయాలని బాధిత రైతు కుటుంబాలు పలువురిని వేడుకుంటున్నారు. అధికారులు వచ్చారు, వెళ్ళారుపెద్దయ్య కుంట పై కబ్జాదారులు కన్ను వేసిన విషయం తెలుసుకొని అధికారులు వచ్చి, వెళ్ళారు తప్ప ఇంత వరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు అంటున్నారు. గతంలో ఖిలా వరంగల్ ఎమ్మార్వో కూడా కుంట భూములు పరిశీలించారని తెలిపారు. అయినా కబ్జాదారుల కు ఏలాంటి నోటీసు ఇవ్వలేదని గ్రామస్తులు వెల్లడించారు. అలాగే ఆ భూములు పట్టా భూములు అయిన, అవి కేవలం కుంట కు సంబంధించిన భూములు మాత్రమే అని గుర్తించాలని తెలిపారు. అలాగే అవి అమ్మడానికి ఏ ఒక్కరి సొత్తు కాదని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కుంట భూములు కాపాడి న్యాయం చేయాలని కోరుతున్నారు.

## చెత్త నిల్వల పరిష్కారానికి చర్యలు

### మొదటి పేజీ తరువాయి..

పేరుకు పోతున్నాయి. చెత్త కుప్పలు గుట్టల్లా దర్శనమిస్తున్నాయి. దీంతో ప్రభుత్వము చెత్త నిల్వలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రణాళిక రూపొందించి కార్యాచరణకు శ్రీకారం చుడుతుంది. సి డి ఎం ఏ(చైర్మన్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,) రాష్ట్రవ్యాప్తంగా ప్రణాళికను రూపొందించే పనిలో నిమగ్నమైంది. ప్రతిరోజు చెత్తను డంపింగ్ యార్డుల్లోనే శుద్ధి చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టనుంది. చెత్త కుప్పలను ప్రతిరోజు ప్రణాళిక ప్రకారం కరిగించాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాలో పురపాలికల యంత్రాంగం కార్యాచరణ ప్రణాళిక అమలుకు సిద్ధమవుతున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది గృహాలు, దుకాణాల నుంచి చెత్తను సేకరించి ఆయా మున్సిపాలిటీలలోని డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారు. ప్లాస్టిక్ సైతం సేకరించి డంపింగ్ యార్డ్ లకు తరలిస్తున్న సంగతి తెలిసిందే. యార్డులలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను వేరు చేస్తారు. ప్లాస్టిక్ను ప్యాకింగ్ చేసి విక్రయిస్తారు. చెత్త మాత్రం కుప్పలుగా యార్డుల్లో పేరుకు పోతుంది. చెత్తను ఎరువుగా మార్చే అవకాశం ఉన్నప్పటికీ అమలు జరగడం లేదు. కొన్నిచోట్ల చెత్తను కాల్చివేస్తుండగా మరికొన్ని చోట్ల యార్డుల్లో కుప్పలుగా నిల్వ ఉంచుతున్నారు. దీంతో దుర్వాసన వచ్చి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు గృహాల్లో ఉండలేని పరిస్థితి నెలకొంది. కొత్తగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీలలో డంపింగ్ యార్డులు కూడా లేవు. పట్టణాల వెలువల ఖాళీ స్థలాల్లో చెత్తను పారవేస్తున్నారు. ఇది కూడా సమస్యగానే మారింది. డంపింగ్ యార్డుల్లో కుప్పలుగా నిల్వ ఉంటున్న చెత్త కరిగించేందుకు ప్రభుత్వము శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టింది. దీంతో పట్టణ వాసులకు ప్రయోజనం కలగనుంది. సి డి ఎం ఏ త్వరలో టెండర్లను నిర్వహించి టెండర్ దారులకు అప్పగించి నిర్వహణ చేపట్టేలా చర్యలకు ఉపక్రమిస్తుంది. ఈ క్రమంలో చెత్త డంపింగ్ యార్డుల్లో నిల్వ ఉండదు. టన్నుల కొద్ది చెత్త డంపింగ్ యార్డులలో నిల్వ ఉంచితే పరిస్థితులు అధ్వాన్నంగా తయారవుతున్నాయి. వర్షాలు కురిసినప్పుడు చెత్త తడిసి దుర్వాసన వస్తుండడంతో జనం రోగాల బారిన పడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వము అన్ని రకాలుగా ఆలోచించి చెత్తను కరిగించే చర్యలకు శ్రీకారం చుడుతుంది. ఇది ఇలా ఉండగా గ్రామాల్లో కూడా డంపింగ్ యార్డ్ నిర్మించారు. తడి పొడి చెత్తను వేరు చేసి పలుచోట్ల ఎరువుల తయారీని నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో సైతం ఎరువుల తయారీ పూర్తిస్థాయిలో అమలు జరగడం లేదు. గ్రామపంచాయతీకి ఆదాయ వనరులు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఎరువుల తయారీకి కావలసిన సిబ్బంది లేకపోవడంతో డంపింగ్ యార్డ్ లో చెత్త పేరుకు పోతుంది. ప్రత్యేక సిబ్బంది ఉంటే తప్ప తడి పొడి చెత్తను వేరు చేసి ఎరువులను తయారు చేయవచ్చు. పట్టణ ప్రాంతాల్లో సమస్య తీవ్రం కావడంతో ప్రభుత్వము ప్రత్యేక కార్యచరణ ప్రణాళికను రూపొందించి చెత్తను కరిగించే చర్యలకు ఉపక్రమించింది.

## నాకు సీఎం రేవంత్ అన్యాయం చేశారు

**▶20 నెలలు అనేక ఇబ్బందులు అవమానాలు ఎదుర్కొన్నా**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నాకు అన్యాయం చేసినవారిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకరని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదివారం జగిత్యాలలో సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి వల్ల నా గౌరవానికి భంగం కలిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 20 నెలల పార్టీలో తనకు జరిగిన అవమానం ఇబ్బందులు కాంగ్రెస్ పార్టీలో ఎవరికి జరగవద్దని పేర్కొన్నారు42 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నాకు జగిత్యాల ఎమ్మెల్యే తో పాటు సీఎం కూడా అన్యాయం చేశారాని వాపోయారు. నాకు రేవంత్ అంటే గౌరవం ఉన్నా... నా సమస్యకు పరిష్కారం ఆయన దగ్గర కూడా లేదన్నారు. 10 మంది ఎమ్మెల్యేలను పార్టీ వ్యవహారాలకు దూరం పెట్టగలరా అని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలను జీవన్ రెడ్డి ప్రశ్నించారు.

## ప్రజాపాలనకు నిదర్శనం మహిళా సమైక్య భవన నిర్మాణాలు

**⬟డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్**

**⬟రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీతో కలిసి సంఘ భవనానికి భూమి పూజ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మహిళలను అన్ని రంగాల్లో ముందుంచాలనే సంకల్పంతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజాపాలనకు నిదర్శనమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీతో కలిసి మండల కేంద్రంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ స్వగ్రామమైన గంభీరావుపేట గ్రామ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో నిధులు కేటాయింపు జరుగుతున్నట్లు వెల్లడించారు. మండల కేంద్రంలో మూడు మహిళా సమాఖ్య భవన నిర్మాణాలకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లుగారి పద్మ, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సొహెబ్, సిరిసిల్ల బ్లాక్ అధ్యక్షులు సూర దేవరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ లతోపాటు స్థానిక నాయకులు పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడుకుందాం.. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం

**జగిత్యాల ప్రెన్యూర్స్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత కార్యక్రమం**

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల పట్టణంలోని స్థానిక కొదండరామాలయం గ్రౌండ్‌లో జగిత్యాల బిజినెస్ కమ్యూనిటీ "జగిత్యాల ప్రెన్యూర్స్" ఆధ్వర్యంలో ఆదివారం ప్లాస్టిక్ శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఆదివారం నిర్వహించే క్రమబద్ధమైన కార్యక్రమాల్లో భాగంగా ఈ వారం పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక కార్యకర్త మధుసూదన్ నాగిరెడ్డి సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్లాస్టిక్ వల్ల ప్రకృతికి జరుగుతున్న హానిని వివరిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జగిత్యాల ప్రెన్యూర్స్ సభ్యులందరూ గ్రౌండ్ పరిసరాల్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి, ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచారు. ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించి, రాబోయే తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతి వారం ఏదో ఒక సేవా కార్యక్రమంతో ముందుకు సాగుతున్న జగిత్యాల ప్రెన్యూర్స్ తీరును స్థానికులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రెన్యూర్స్ సభ్యులు, స్థానిక యువత, పర్యావరణ ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**బచ్చన్నపేట, మార్చి 22 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం కట్కూరు, వివిఎస్ఆర్ నగర్ ఆటోయూనియన్ ఆధ్వర్యంలో సోలామైల్ బస్‌స్టాప్ ఎదురుగా ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని కట్కూర్ గ్రామసర్పంచ్ బల్లా రవిందర్ నాథ్, వివిఎస్ఆర్ నగర్ సర్పంచ్ గొడుగు రేణుక కమలకర్ ప్రారంభించారు. కట్కూర్ వాస్తవ్యుడు కానిస్టేబుల్ గాగిల్లాపురం కరుణాకర్ చలివేంద్రానికి రెండునెలల వరకు తాగునీరు పూర్తిగా ఉచితంగా ఇస్తానని ముందుకు వచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అని




ఆటో యూనియన్ అధ్యక్షుడు గుడుగుల రాజు తెలిపారు. ఈసందర్భంగా రెండుగ్రామాల సర్పంచులు మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమం నిర్వహించిన ఆటో యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో నిడిగొండ శ్రీనివాస్, పుట్ట నర్సింహులు ఏదు కనకయ్య, గంజి గోపాల్, గొడుగు మల్లేశం, చింతల శ్రీనివాస్, గుడుగుల గణేష్, ముషిని మహేష్, గుడుగుల రాజు, గడ్డల భాను బొడ్డు రమేష్, టేకులపల్లి ప్రశాంత్, కళ్యాణం ధనుంజయ్, ఆలేటి రాములు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలు మృతిచెందిన బాధిత రైతులకు ఆర్థికసాయం అందించాలి

**దేవరుప్పుల, మార్చి 22 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలకేంద్రమైన దేవరుప్పులోని గొర్రెలు చనిపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించాలని అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షులు నీలారపు వేణుయాదవ్ కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాసాల చంద్రయ్య గొర్రెల మందపై ఇటీవల పిచ్చి కుక్కలు దాడి చేయగా కొన్ని గొర్రెలు మరణించి, మరికొన్ని గొర్రెలు తీవ్రంగా గాయపడడంతో ఆయన తీవ్రంగా నష్టపోయాడన్నారు. నష్టపోయిన రైతు చంద్రయ్యకు వెంటనే ప్రభుత్వం తక్షణ సాయం అందించాలన్నారు. మండల కేంద్రంలో విపరీతంగా పిచ్చికుక్కలు ఉన్నాయని, వాటి బెడద తీవ్రంగా ఉందని ఆయన తెలిపారు. రెండురోజుల వ్యవధిలోనే రెండుసార్లు గొర్రెల మందపై దాడులు జరగడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. గ్రామానికి చెందిన రైతురాసాల చంద్రయ్య గొర్రెల మందపై పిచ్చికుక్కలు శుక్రవారం రాత్రి దాడి చేశాయని, ఈ ఘటనలో 9గొర్రెలు తీవ్రంగా గాయపడగా, మరో రెండు ప్రాణాలు కోల్పోయాయన్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన తోటకూరి చిన్న చంద్రయ్య, రాసాల బిక్షపతి లకు చెందిన గొర్రెల మందపై కూడా రెండురోజుల క్రితం పిచ్చికుక్కలు దాడి చేశాయన్నారు. అ ఘటనలో కూడా నాలుగు గొర్రెలు మృతిచెందగా 25 గొర్రెలు గాయపడ్డాయన్నారు. పదులసంఖ్యలో గొర్రెలు



ప్రాణాలు కోల్పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సుమారు మూడులక్షల విలువగల గొర్రెలు మృతి చెందడంతో ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని అధికారులను ప్రజాప్రతినిధులను ఆయన డిమాండ్ చేశారు.

# ప్రతీ ఎకరానికి రెండుపంటల సాగునీరు

## - దేవాదుల నీటితో నిండిన చెరువు వద్ద ఎమ్మెల్యే పూజలు

**లింగాలఘణపురం, మార్చి 22 ప్రభాతవార్త**

దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా లింగాలఘణపురం మండలంలోని ప్రతీ ఎకరానికి రెండుపంటలకు సాగునీరు అందించే బాధ్యత నాదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. లింగాలఘనపూర్ మండలం రామచంద్రాగూడెం గ్రామంలో మొట్ట మొదటిసారిగా దేవాదుల నీటితో నిండిన చెరువును ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా గోదావరి జలాలతో నిండిన చెరువు









వద్దపులు, పసుపు, కుంకుమలతో ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం స్థానిక రైతులతో ముఖాముఖీ నిర్వహించారు. కాలువల ద్వారా సాగునీరు ఎక్కడివరకు అందుతుంది, కాలువలలో మారమ్మత్తు పనులు ఏమైనా ఉన్నాయా, సాగునీరు అందని ప్రాంతాలలో సాగునీరు అందించేందుకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలపై రైతులతో చర్చించారు. ఈ యాసంగిలో ఒక్కఎకరం కూడా ఎండిపోనివ్వని స్పష్టంచేశారు. రైతుల పంటలు కోతకు వచ్చేవరకు సాగునీరు అందిస్తానని హామీఇచ్చారు. ఇంకా సాగునీరు అందని ప్రాంతాలకు వచ్చే వర్షాకాలంలో సాగునీరు అందించే విధంగా చర్యలు చేపడుతనని తెలిపారు. రామచంద్రా గూడెం గ్రామానికి రెండవ విడతలో 10ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని, అలాగే నూతన గ్రామపంచాయతీ భవనం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి పాలకేంద్రం వద్ద సిసి ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేస్తానన్నారు. అనంతరం గుమ్మడివెల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శివ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంటిలో చోరీ

మర్రిగూడ, మార్చి22, ప్రభాతవార్త : తాళం వేసి ఉన్న ఇంటిలో గత రాత్రి చోరీ జరిగిన సంఘటన శివన్నగూడెంలో చోటుచేసుకుంది. మేకల నవిత తన కొడుకుతో పాటు నివాసం ఉంటుంది. ఈనెల 21న తన ఇంటికి తాళం వేసి అదే గ్రామంలో గల తన అమ్మవాళ్ళ ఇంటిలో నిద్రించడానికి వెళ్లగా, గుర్తు తెలియని వ్యక్తులు ఆమె ఇంటితాళం పగలకొట్టి ఇంట్లో గల బీరువాలో ఉన్న సుమారు 50వేల రూపాయల నగదు దొంగిలించినట్టు బాధితురాలు తెలిపింది.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం,!

## మరొకరికి తీవ్ర గాయాలు

**ఆత్మకూరు ప్రభాతవార్త మార్చి 22 :**

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందగా మరో యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఆత్మకూరు సిఐ సంతోష్ కథనం ప్రకారం హనుమకొండ కాజీపేట సిద్ధార్థ నగర్ కు చెందిన పరెపాటి రాకేష్( 29) అతని స్నేహితులైన పత్రి వంశీకృష్ణ, గంధం నాగ శ్రావణ్ లు రాకేష్ కి చెందిన ఏపీ 09 ్య4443 నెంబర్ గల కారులో 163 జాతీయ రహదారిపై ప్రయాణిస్తూ ములుగు వైపు వెళుతుండగా ఆదివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో మండలంలోని కటాక్షపురం చెరువు దాటగానే రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న టిప్పర్ లారీని వెనుక వైపు నుండి ఢీ కొట్టిన ఘటనలో కారు నడుపుతున్న రాకేష్ అక్కడికక్కడే మృతిచెందగా ముందు సీట్లో ఉన్న వంశీకృష్ణకు తీవ్ర గాయాలయ్యాయని నాగ శ్రావణ్ ప్రమాదం నుండి బయటపడ్డాడు. క్షతగాత్రుని ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తుండగా మృతుని తల్లి వినోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు.

## మృతుడి కుటుంబానికి గోగుల ఆర్థిక సహాయం



**చెన్నారావుపేట, మార్చి 22, ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండల కేంద్రంలో మృతుడి కుటుంబానికి జనతా ట్రస్ట్ చైర్మన్ బిజెపి నేత డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి అండగా నిలిచారు. మండల కేంద్రానికి చెందిన చెట్టబోయిన విజేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతి చెందారు మేరకు విషయం తెలుసుకున్న డాక్టర్ రానా ప్రతాపరెడ్డి ఆదివారం గ్రామానికి చేరుకొని వారి చిత్ర పటానికి పోరుమాలవేసి నివాళ్లులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే వారి పిల్లల భవిష్యత్ కోసం 20,000/ రూపాయలు అందించి,ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో జనతా ట్రస్ట్ మెంబర్స్ గండు నవీన్ ,శీలం భానుప్రసాద్ ,పెంతల శ్రీకాంత్ మిత్రులు దామరప్పుల శేఖర్ ,వనపర్తి మల్లయ్య ,కిసరి సాంభరాజు ,తడుక వినయ్ ,మురహరి విజయ్ కుమారస్వామి ,వీరేంద్రనాథ్,శివ ,సందీప్ ,నరేష్ గారు,కాటి హరీష్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**దుగ్గొండి, మార్చి 22, ప్రభాతవార్త**



నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని పోనకల్ గ్రామంలో ఆదివారం హేమలత వినయ్ నూతన గృహ ప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు గృహాలను అందేవిధంగా చూస్తామన్నారు. నిరుపేదల ముఖంలో చెరునవ్వు చూడటమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేదలకు సొంతిల్లు నిర్మించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. సంవత్సరాలుగా ఇల్లులేక ఇబ్బందులు పడుతున్న పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం ద్వారా స్థిరమైన నివాసం కల్పిస్తూ జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, నాయకులు భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన గరికపాటిపై చర్యలు తీసుకోవాలి

కోడిగుడ్డుపై గరికపాటి వ్యాఖ్యలు అమానవీయం..

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను కించపరిస్తే సహించం...

మహదేవపూర్ ఎస్ఎఫ్ఐ హెచ్చరిక



**మహదేవపూర్, మార్చి 22, ప్రభాతవార్త** ప్రవచనాల పేరుతో పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా, ప్రభుత్వ పాఠశాలలపై అపనిందలు మోపుతూ వ్యాఖ్యలు చేసిన గరికపాటి నరసింహారావుపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మహదేవపూర్ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం మహ దేవపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. గరికపాటి వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గరికపాటి తన ప్రవచనాల్లో విద్యార్థులను శోభనం పెళ్లికొడుకుతో పోల్చడం అత్యంత అసభ్యకరమని, ఇది విద్యార్థి లోకాన్ని అవమానించడమేనని రాజ్ కుమార్ పేర్కొన్నారు. పేద విద్యార్థులు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని వ్యాఖ్యానించడం వారి పేదరికాన్ని ఎగతాళి చేయడమేనని విమర్శించారు. దేశంలో 84 శాతం మంది తల్లులు, పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధ పడుతున్న తరుణంలో, విద్యార్థులకు అందించే గుడ్డును గాడిద గుడ్డుగా అభివర్ణించడం గరికపాటి అజ్ఞానానికి, బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. మధ్యాహ్న భోజనం బిచ్చం కాదు.. ప్రభుత్వ బాధ్యత అని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థు లకు అందించే ఉచిత భోజనం, పుస్తకాలు, యూనిఫాంలను బిచ్చంగా పేర్కొనడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. మధ్యాహ్న భోజన పథకం వల్ల డ్రాపౌట్లు తగ్గి, విద్యార్థుల హాజరు శాతం పెరుగు తోందని అనేక అధ్యయనాలు చెబు తున్నాయని, స్వయంగా సుప్రీంకోర్టు కూడా ఈ పథకాన్ని అమలు చేయాలని ఆదేశించిందని గుర్తు చేశారు. కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వం కల్పిస్తున్న లక్షల కోట్ల రాయితీలపై నోరు మెదపని గరికపాటి, పేద పిల్లలకు పెట్టే అన్నంపై విషం కక్కడం దుర్మార్గమని హెచ్చరించారు. విద్యార్థుల పట్ల అమానవీయంగా వ్యవహరించిన గరికపాటిపై ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. పేద విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసినందుకు ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో విద్యార్థి లోకం తరపున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

## రైతు బంధు నిధుల విడుదలపై సంబరాలు..



**కాటారం, మార్చి 22, ప్రభాతవార్త** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు నిధులు విడుదల చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం సంబరాలు జరుపుకున్నాయి. కాటారం రైతు వేదికలో ఏఎంసీ చైర్మన్ పంతకాని తిరుమల, వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులు కలిసి రైతు బంధు నిధుల విడుదలపై హర్షాత్మకాలు వ్యక్తం చేశారు. సీఎం నిర్ణయానికి ధన్యవాదాలు తెలంగాణ ముఖ్యమంత్రి రైతు బంధు నిధులలో 3,000 కోట్ల రూపాయలు విడుదల చేయడం పట్ల అందరూ సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ పంతకాని తిరుమల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంగోత్ సుగుణ తదితరులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రైతుల పక్షాన రైతు సంక్షేమం, అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చించి, రైతును రాజుగా చేయడానికి కృషి చేస్తోందని అన్నారు. మన ప్రాంతంలో మంత్రి శ్రీధర్ బాబు మినీ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగు, తాగు నీటి సౌకర్యం అందించడానికి నిధులు విడుదల చేయడం సంతోషకరమని కూడా పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీ కుంభం స్వప్న, డిసిసి వైస్ ప్రెసిడెంట్ సమ్మిరెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్, వార్డు సభ్యులు కొర్ర శ్రీకాంత్, బోడ సడవలి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ మరియు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గంలో బీజేపీ బలోపేతం

## పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షుడు కర్రే సంజీవ రెడ్డి..

**కాటారం, మార్చి 22, ప్రభాతవార్త** మంథని నియోజక వర్గంలో పార్టీ బలో పేతం జరుగుతుందని, కార్యకర్తలను కాపాడు కుంటామని ప్రక టించారు. పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఫంక్షన్ హాల్‌లో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల బీజేపీ కార్యకర్తలకు ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం జరిగింది. మంథని నియోజకవర్గ ప్రశిక్షణ ప్రముఖ్ డాక్టర్ మొహమ్మద్ రఫి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలు, బీజేపీ కార్యాపద్ధతి, కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామ స్థాయి బలోపేతం, స్థానిక ఎన్నికల్లో గెలుపు, 2028 సర్వత్రిక ఎన్నికల్లో కార్యకర్తల పాత్ర, గడప గడపకు బీజేపీ గురించి ఏడు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవ రెడ్డి, ప్రశిక్షణ మహా అభియాన్ జిల్లా కన్వీనర్ గొట్టేముక్కల సురేష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ సత్య ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నం పల్లి పాపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మల మహేష్, మండల నాయకులు, కార్యకర్తలు మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్, మేడిపల్లి పూర్ణ చందర్, బండ శ్రీకాంత్ పటేల్, జిల్లా నాయకులు బొమ్మనా భాస్కర్ రెడ్డి,బండం మల్లారెడ్డి, కన్నెబోయిన ఐలయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శులు స్వామి యాదవ్, గోగుల రాజేష్, మంత్రి సునీల్, వెంకటేష్, గంగాధరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. వివిధ మండలాల నుండి సుమారు 100 మంది కార్యకర్తలు హాజరయ్యారు.



# 25న జయశంకర్ భూపాలపల్లి జిల్లా తుడుందెబ్బ కమిటీల ఎన్నిక...



**మహదేవపూర్, మార్చి 22, ప్రభాతవార్త** ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, ఈనెల 25వ బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి ముఖ్య సమావేశం మరియు వివిధ అనుబంధ కమిటీల ఎన్నిక నిర్వహించనున్నట్లు రాష్ట్ర కార్యదర్శి కుడిమెత సమ్మయ్య దొర ప్రకటించారు. ఈ సమావేశంలో ప్రధానంగా జిల్లా స్థాయి తుడుందెబ్బ కమిటీతో పాటు, ఆదివాసి విద్యార్థి సంఘం, ఆదివాసి ఉద్యోగుల సంఘం, ఆదివాసి మహిళా సంఘం, మరియు ఆదివాసి సర్పంచుల ఫోరం జిల్లా కమిటీలను ఎన్నుకోనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుడుందెబ్బ జాతీయ అధ్యక్షులు ఈసం సుధాకర్, ఉపాధ్యక్షులు పోడం బాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన లక్ష్మీనారాయణ హాజరుకానున్నారు. వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్, ఏఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, ప్రధాన కార్యదర్శి గొర్నపల్లి గణేష్, ఆదివాసి కళా సమితి నాయకులు వెంకటేష్, మధు తదితరులు పాల్గొంటారు. ఈ సందర్భంగా కుడిమెత సమ్మయ్య దొర మాట్లాడుతూ.. జిల్లాలో ఆదివాసుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా నూతన కమిటీలను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. మహదేవపూర్ మండల కేంద్రంలోని ఆదివాసి భవనంలో ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి జిల్లాలోని ఆదివాసి మేధావులు, నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌరవేని ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకులు గొరిగే కిరణ్ కుమార్, మడే సత్యనారాయణ, మట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## గోపాల్‌పూర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక..

కాటారం, మార్చి 22, ప్రభాతవార్త



కాటారం మండల పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం ఘనంగా ఏర్పాటు చేశారు. అంబేద్కర్ యువజన సంఘం మండల అడ్ హాక్ కమిటీ అధ్యక్షుడు ఇసునం మహేందర్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ.. తమ ఎన్నికకు సహకరించిన మండల అడక్ కమిటీ అధ్యక్షుడు ఇసునం మహేందర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని, గ్రామంలోని యువతను చైతన్యపరుస్తూ సేవా కార్యక్రమాల్లో ముందుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ యువత ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా జనగామ మహేష్, ఉపాధ్యక్షులుగా ఆకుదారి శ్రీశైలం, జనగాం రాజేందర్ ప్రధాన కార్యదర్శి:గా దుర్గం రాజబాబు, కోశాధికారిగా జనగాం శ్రీకాంత్, సభ్యులుగా జనగాం రవిసాగర్, శ్రీకాంత్, రమేష్, రాజ్‌కుమార్, మహేష్, సాయికిరణ్, నాగరాజు, శ్రావణ్, శంకర్, జనమూర్తి, చంద్రశేఖర్, శ్యామ్ తదితరులు ఎన్నికైనట్లు ప్రకటించారు.

# సింగారంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ...

పారదర్శకంగా పనులు నిర్వహించాలి..

సర్పంచ్ ల ఫోరం ప్రధాన కార్యదర్శి, సింగారం సర్పంచ్ బెల్లంకొండ సమ్మ

**మహాముత్తారం, మార్చి 22, ప్రభాతవార్త** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల్లో పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన 15వ విడత సామాజిక తనిఖీ ప్రక్రియ సింగారం గ్రామపంచాయతీలో విజయవంతంగా ముగిసింది. ఆదివారం గ్రామ సర్పంచ్ బెల్లంకొండ సమ్మయ్య అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా 202425 ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన వివిధ పనులను సామాజిక తనిఖీ బృందం సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నివేదికను సభలో చదివి వినిపించారు. పనుల నాణ్యత, కూలీల హాజరు, చెల్లింపుల వివరాలను బృందం సభ్యులు సరిచూశారు. అనంతరం సర్పంచ్ ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ సమ్మయ్య మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తోందని, ప్రతి రూపాయి అర్హులైన కూలీలకు అందేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామస్తులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఉప సర్పంచ్ పోలం రాజక్క, వార్డు సభ్యులు పల్లవేని దామోదర్, తిర్రి రమేష్, కోట రాజసమయ్య, పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, విలేజ్ ఆర్గనైజర్, ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్‌టిసి కార్మిక సమస్యలు పరిష్కరించండి

## సి.ఎం కి లేఖ రాసిన తెలంగాణ కార్మిక సమాఖ్య నాయకుడు కె రాజిరెడ్డి

**మార్చి 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

23వ తేదీన జరుగుతున్న క్యాబినెట్ సమావేశంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ కార్మిక సమగ్ర నాయకుడు కే రాజిరెడ్డి విజ్ఞాపన చేశారు. గత ప్రభుత్వంలో నియంత అప్రజాస్వామిక కేసిఆర్ పాలనలో ఆర్టీసీలో భారత రాజ్యాంగం కల్పించిన కార్మిక సంఘాలను 2 సంవత్సరాల పాటు అనుమతించ కూడదని 1/11/2019 రోజున మోఖిక ఆదేశాలు ఇచ్చారు.గత 6 సంవత్సరాల నుండి ఆర్టీసీలో యూనియన్లకు అనుమతించక పోవడం వలన కార్మికుల పైన విపరీతమైన పనిభారాలు, వేధింపులు పెరిగినవి. 142021 నుండి రావాల్సిన వేతన సవరణ పెండింగ్ లో ఉండగానే 142025 నుండి రెండవ పేస్కేల్ కూడా ఇవ్వాల్సి వచ్చింది. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి గత ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించడం ఆ తర్వాత గౌరవనీయులైన గవర్నర్ గారు ఆమోదించడం జరిగింది. గెజిట్ నోటిఫికేషన్ కూడా ఇచ్చారు, కాని అమలుకు అపాయింటెడ్ డే ప్రకటించలేదు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆర్టీసీలో కార్మిక సంఘాలను పునరుద్ధరిస్తామని, ఆర్టీసీ కార్మికులను ఆర్టీసీలో కలిపే విలీన ప్రక్రియ పూర్తి చేస్తామని, కార్మికులకు ఇవ్వవలసిన పెండింగ్ డబ్బులు చెల్లిస్తామని ఎన్నికల మేనిఫెస్టో ద్వారా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 2 సంవత్సరాలు దాటినప్పటికీ తమరి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం ఒక్క రుపాయి ఖర్చు లేని యూనియన్లను ఆర్టీసీలో పునరుద్ధరణ చేయక పోవడం వలన,విలీనం పక్రియ పూర్తి చేయక పోవడం వలన, పెండింగ్ బకాయిలను చెల్లించక పోవడం వలన ఆర్టీసీ కార్మికులు తీవ్ర అభద్రతా భావంతో అసంతృప్తిలో ఉన్నారు.



ఈ రోజు జరుగుతున్న క్యాబినెట్ సమావేశంలో అతి ముఖ్యమైన ఈ క్రింది సమస్యల పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని కోరుతూ. పైసా ఖర్చు లేనీ యూనియన్లను పునరుద్ధరించాలి. విలీనం ప్రక్రియ పూర్తి చేయాలి,అపాయింటేడ్ డే ప్రకటించాలి. 2021 మరియు 2025 రెండు పే స్కేల్స్ డ్యూ ఉన్నది.తక్షనమే 2021 పే స్కేల్ అమలు చేయాలి. 20262027 రాష్ట్ర బడ్జెట్ లో ఆర్టీసీకి కెటాయించిన రూ 4305 కోట్లను రూ 9500 కోట్లకు పెంచాలి. విద్యు త్ బస్సులను కేంద్ర ప్రభుత్వ పాలసీ ప్రకారం ప్రయివేటు వారికి ఇస్తే ఒక్క బస్సుకు రూ 35 లోక్షల సబ్సిడీ ఇస్తారు. మరియు ప్రస్తుతం పనిచేస్తున్న డ్రైవర్లకు, గ్యారేజ్ లో పనిచేస్తున్న శ్రామిక్స్ మెకానికల్, తదితర గ్యారేజ్ సిబ్బంది మొత్తం ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుంది. కాబట్టి తెలం గాణ రాష్ట్రంలో విద్యుత్ బస్సులను తెలంగాణ ప్రభుత్వానికి కొనడానికి అవకాశం ఇచ్చి సబ్సిడీ డబ్బులతో పాటు ఇతర రాయితీలు ఆర్టీసీకి ఇచ్చే విధంగా విద్యుత్ బస్సుల పాలసీలో కేంద్ర ప్రభుత్వం సవరణ చేయాలని అసెంబ్లీలో బిల్ పాసు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలి. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం పాలసీ మార్చినచో ప్రస్తుతం పనిచేస్తున్న డ్రైవర్లకు గ్యారేజ్ లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగం భద్రత ఉంటుంది. రిటైర్ అయిన వారికి 2017 పే స్కేల్ గ్రాట్యూటీ,లీవ్ ఎన్ క్యాష్ మెంట్ డిఫరెన్స్ డబ్బులు,మరియు వేతనం సవరణ అరియర్స్ డబ్బులు చెల్లించాలి, సెప్టెంబర్ 2024 నుండి రిటైర్ అయిన వారికి టెర్మినల్ బెనిఫిట్స్ డబ్బులు చెల్లించాలి. తెలంగాణ వచ్చిన తర్వాత ఆర్టీసీలో సుమారు 17 వేల మంది రిటైర్డ్ మరియు ఇతరత్రా కారణాల వలన తగ్గినప్పటికీ, మహాలక్ష్మి పథకం అమలులో ఎన్నో ఇబ్బందులు పడుతూ, 2024 సంవత్సరంలో మేడారం జాతర స్పెషల్స్ ,ప్రతి సంవత్సరం దసరా, మరియు సంక్రాంతి పండుగలకు స్పెషల్ సర్వీసులు 17 వేల మంది సిబ్బంది తగ్గినప్పటికీ అదనపు పనిభారాలను మోస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఛాలెంజ్ లను ప్రతిష్టాత్మకంగా భావించి విజయవంతం చేస్తూ ప్రభుత్వ ప్రతిష్టతను పెంచుతున్నారు ఆర్టీసీ కార్మికులు 1000 మంది డ్రైవర్స్ గురించి, మరియు 743 శ్రామిక్ పోస్టుల గురించి పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నోటిఫికేషన్ ఇచ్చింది. కాని 6 నెలలు అవుతున్నా ఇప్పటి వరకు రిక్రూట్మెంట్ ప్రాసెస్ ప్రారంభించలేదు, వెంటనే రిక్రూట్మెంట్ చేయడానికి ఆదేశాలు ఇవ్వగలరు. 1500 మంది కండక్టర్ల నియామకాలు చేయడానికి అనుమతి కోరుతూ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కు పంపగా అక్కడనే పెండింగ్ లో ఉంది కండక్టర్ల పోస్టులకు అనుమతి ఇప్పించ గలరు. డ్రైవర్లు కండక్టర్లు శ్రామికుల నియామకాలు చేస్తే కార్మికుల పైన ఆఫ్ లో డ్యూటీ చేయాలని. డబుల్ డ్యూటీ చేయాలని, లీవు అడిగిన వారికి ఫోజిషన్ లేదని లీవులు ఇవ్వకుండా వేధింపులు చేయడం తగ్గుతుంది. ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ ప్రజా పాలనలో సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. కావున తమరు తేది 233 2026 రోజున జరుగుతున్న క్యాబినెట్ సమావేశంలో పై సమస్యల పరిష్కారానికి నిర్ణయం తీసుకుని కార్మికులలో ఉన్న అసంత్రుప్తిని, అభద్రతా భావాన్ని తొలగించాలని కోరుకుంటూ కె రాజిరెడ్డి తెలంగాణ ఆర్టీసీ కార్మిక సమాఖ్య.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

**దామెర మార్చి 22, ప్రభాతవా**



ద్తామెర మండల పరిధిలోని ఊరుగొండ గ్రామానికి చెందిన చెలిక దామోదర్, తండ్రి రాజమోళి, వయస్సు: 47 సం"లు, కులం: ఆరే, వృత్తి: వ్యవసాయం. ఆదివారం ఊరుగోండ గ్రామ శివారులోని తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్ళి పొలానికి నీళ్లు పారిస్తుండగా కరెంట్ పోవడంతో సమీపంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వద్దకు పోయి చూస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కొట్టగా చుట్టుప్రక్కల వారు గమనించి వెంటనే 108 లో ఎం జి ఎం హాస్పిటల్ కు తరలించగా అప్పటికే మృతిచెందినట్లుగా డాక్టర్లు నిర్ధారించారు. మృతుని భార్య చెలిక లలిత ఫిర్యాదు మేరకు దామెర ఎస్సై కొంక అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎంఆర్ఆఫ్ చెక్కుల పంపిణి



**రాయపర్తి ప్రభాతవార్త మార్చి 22**

పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 66 మంది లబ్ధిదారులకు మంజురైనా 2570500రూ,,విలువైన సీఎంఆర్ఆఫ్ చెక్కులను పంపిణి చేసినా శాసనసభ్యురాలు శ్రీమతి యశ్విని ఝాన్సీ రేడ్డి.సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రేడ్డి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే యశ్విని ఝాన్సీ రేడ్డి మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం చేయించుకోలేని పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉదారంగా ఆర్థిక సహాయం అందించగా అండగా నిలుస్తున్నామని తెలిపారు,సీఎంఆర్ఆఫ్ పేద ప్రజలకు ఆర్థిక చేయుత ఇస్తుందని అని,గతంతో పోలిస్తే ప్రస్తుతం సీఎం సహాయనిధి ఎంతో వేగంగా అందుతోందని అన్నారు,పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని,ప్రజలందరూ సీఎంఆర్ఆఫ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.ఎంమ్మెల్యే యశ్విని రేడ్డి వెంట ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు,బ్లాక్ అధ్యక్షుడు ప్రజా ప్రతినిధులు,వివిధ గ్రామల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీరు జీవకోటికి ప్రాణాధారం,

**మార్చి 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**




: 34వ "ప్రపంచ నీటి దినోత్సవం" సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో నీటి పొదుపుపై అవగాహన ర్యాలీ మరియు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి యూత్ ఫర్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోడిమాల శ్రీనివాసరావు మరియు ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మంచినీటి ప్రాముఖ్యత పై ప్రజలకు వివరిస్తూ ఐక్యరాజ్య సమితి ఈ సంవత్సరమును "నీరు మరియు లింగ సమానత్వం," నీరు ప్రవహించే చోట సమానత్వము పెరుగుతుందని , నీరు అందరికీ సమానంగా అందితే సమాజంలో సమానత్వము మరియు ఐక్యత పెరుగుతాయని, నీరు జీవకోటికి ప్రాణాధారం, నీరు లేనిదే జీవం లేదు, మనకు లభిస్తున్న నీటిలో మూడు శాతం మాత్రమే అందులో 0.3 నీరు మాత్రమే త్రాగుటకు అనుకూలమైనది. మిగతా నీరు అంతా ధ్రువ ప్రాంతాల్లో ఘన రూపంలో ఉందని మిగతా 97 శాతం అంతా సాగుకు, త్రాగుటకు ఉపయోగకరము కానీ నీరని ఉన్న నీటిని పొదుపుగా వాడి భవిష్యత్ తరాల కోసం పొదుపు చేయాలని ప్రతి వర్ష బొట్టును సంరక్షించాలని, అలాగే వృధాను అరికట్ట అరికట్టాలని. జలమే సకల ప్రాణులకు జీవాధారం అని లేకుంటే మానవ మనుగడ ఊహించలేం కావున ప్రతి ఒక్కరం జల సంరక్షణ కోసం పునరంకితం కావాలని కోడిమాల శ్రీనివాసరావు మరియు రతన్ సింగ్ ఠాగూర్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సొసైటీ బాధ్యులు దేవిశ్రీ ప్రసాద్, నీరజ్, రుత్విక్, విష్ణు, రోహిత్ ,అర్జున్ కార్తికేయ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిలింగ్ పోటీలో ముద్దసాని సహోదర రెడ్డి విజయం

**దామెర మార్చి 22,ప్రభాత వార్త**

తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ పోటీలో ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచి 11 మంది న్యాయవాదు లు పోటీ చేయగా ఇందులో సీనియర్ న్యాయవాది సహోదర రెడ్డి మాత్రమే విజయం సాధించారు. ఆదివారం విడుదలైన ఫలితాల్లో న్యాయవాది సహోదర్ రెడ్డికి 1085 ఓట్లతో ఘనవిజయం సాధించారు. సహోదరు రెడ్డి విజయంతో వరంగల్ కోర్ట్ లో సంబరాలు జరుపుకున్నారు. ముద్దసాని సహోదరు రెడ్డి స్వస్థలం ఉల్లిగడ్డ దామెర. ఈ విజయంతో దామెరలో పలువురు సంబరాలు చేసుకున్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్...

**చింతపల్లి,మార్చి22,ప్రభాతవార్త:**

శ్రీరామ నవమి జాతర సందర్భంగా చింతపల్లి మండలం మోగుల మల్లెపల్లి గ్రామంలో ఈ నెల27నుంచి ఎం.పిఎల్ సీజన్ 1 క్రికెట్ టోర్నమెంట్ జరగనున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ ముద్దం మల్లేష్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ క్రికెట్ శ్రీశ్రీశ్రీ కూర్మాచలం సీతారామచంద్ర స్వామి జాతరలో భాగంగా జిల్లా స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏ మండలం జట్టు అయిన ఈ టోర్నీలో పాల్గొనవచ్చున్నారు.టోర్నీలో పాల్గొనాలనుకునే జట్టు ముందుగారూ.2000 ఎంట్రీ ఫీజు చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.టోర్నీలో విజయం సాధించిన జట్టుకు మొదటి బహుమతి రవిశంకర్‌రెడ్డి (కుర్మపల్లి)రూ.50వేలు,ద్వితీయ బహుమతి రూ.25వేలు స్థానిక సర్పంచ్ ముద్దం మల్లేష్ అందజేయనున్నట్లు తెలిపారు.టోర్నీలో పాల్గొనే జట్టు ఆర్గనైజర్లు అబ్బయ్య 9000304430,సురేష్ 939894542,అనిల్ 6303197266నంబర్లకు ఫోన్ చేసి ఎంట్రీఫీజు చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలని కోరారు.ప్రతి మ్యాచ్ కి 10ఓవర్లు,సెమి ఫైనల్‌కి 12ఓవర్లు కాగా,ఫైనల్ మ్యాచ్‌కి 15ఓవర్లు ప్రతి జట్టు నియమ నిబంధనల ప్రకారమే ఆడాలన్నారు.

## ఎస్సీల సంక్షేమ పథకాల సాధనకై మాదిగ దండోరా

**కొండమల్లేపల్లి,మార్చి22,ప్రభాతవార్త:**

30ఏళ్ల సుదీర్ఘ పోరాటం,వేలాది మంది త్యాగాలు,అలుపెరగని ఆశయాల ఫలితంగా ఏబిసిడి వర్గీకరణ నావ తీరం చేరుకున్నదని జిల్లా రామాంజి సైదులుమాదిగ అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో విజయం సాధించినప్పటికీ యావత్ మాదిగ సమాజం నిరంతరం ఎదుర్కొంటున్న ఆర్థిక సామాజిక సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయని,వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలను,జనాభా దామాషా ప్రకారం మనకు రావాల్సిన వాటాను సాధించుకునేందుకు మేడి పాపన్న మాదిగ గారి నాయకత్వంలో మరో చారిత్రాత్మక పోరాటానికి సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారాయికానీ మాదిగల తలరాతలు మాత్రం మారలేదని,గత ప్రభుత్వాల మోసాలను తిప్పికొట్టి,మార్పు కోసం కాంగ్రెస్ వైపు నిలిచిన మాదిగ జాతికి నేడు నిరాశే ఎదురవుతోందని ఆవేధన వ్యక్తం చేశారు. చేవెళ్ల డిక్లరేషన్ సాక్షి గా ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయని,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అభయ హస్తం,12 లక్షల ఆర్థిక సాయం హామీ ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.నిధులులేని ఎస్సీ కార్పొరేషనుకు చైర్మన్‌ను నియమించారు కానీ,నిధుల ఊసే లేదని,భూముల దోపిడీ లీడ్ క్యాప్ భూములు,దళితుల అసైన్డ్ భూములు నేడు అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు.రుణాల పేరుతో అప్లికేషన్లు చేయించుకుని,నిరుద్యోగుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందని,మన వాటా మనం అడిగితేనే వస్తుందని,పోరాడితేనే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కొండేటి మధు,దేవరకొండ నియోజకవర్గ ఎమ్మార్పిఎస్ అధికారిక ప్రతినిధి అందుగుల సీతయ్య,మండల నాయకులు ఏ.చెన్నకేశవులు,ఏ.అనిల్,ఏ.గుణశేఖర్,శ్రీను,లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అన్నంపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం.**

**జంపన్న సేవలకు గ్రామస్తుల ప్రశంసలు.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా అన్నంపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు భూక్య జంపన్న ఆధ్వర్యంలో, శారద ఆసుపత్రి సహకారంతో డాక్టర్ ప్రశాంత్ నేతృత్వంలో వైద్య బృందం ఈ శిబిరాన్ని నిర్వహించింది. డాక్టర్ రవళి, నవీన్, చందన తదితరులు, సిబ్బంది నర్సులు పవన్ పాల్గొని గ్రామస్తులకు వైద్య సేవలు అందించారు. సుమారు 240 మంది గ్రామస్తులు శిబిరంలో పాల్గొని బీపీ, షుగర్ తదితర పరీక్షలు చేయించుకుని, అవసరమైన మందులను ఉచితంగా పొందారు.

### గ్రామీణులకు మేలు చేసిన శిబిరం.

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు పరిమితంగా ఉన్న నేపథ్యంలో ఈ శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగపడింది. పెద్ద ఎత్తున స్పందన లభించడం విశేషం.

### జంపన్న సేవాభావానికి ప్రశంసలు.

పదవి లేకపోయినా ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి ముందుండి సేవలు అందిస్తున్న భూక్య జంపన్న సేవలను గ్రామస్తులు అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు.

### సమాజ సేవే లక్ష్యం.

**భూక్య.జంపన్న.**



ఈ సందర్భంగా జంపన్న మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే తన ధ్యేయమని తెలిపారు. ఇప్పటికే వేలాది మందికి సహాయం అందించినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా గ్రామ గ్రామానికి వెళ్లి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, భూక్య కళ్యాణ్ నాయక్, సతీష్, స్వామి, అఖిల్, పోరిక బాలు, మంగు, గణేష్, పోరిక వంశీ, శిరీష్ తదితరులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# తుడుందెబ్బ సమావేశాలకు పోలీసుల అడ్డంకి

**అడ్డంకులపై ఏఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల.రవి ఆందోళన.**



**ములుగు ప్రభాత వార్త.** మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన జిల్లా కమిటీ సమావేశాన్ని పోలీసులు అడ్డుకోవడం వివాదానికి దారితీసింది. ముందస్తు అనుమతులు ఉన్నప్పటికీ సమావేశాన్ని నిలిపివేయడం పట్ల ఆదివాసి హక్కుల పోరాట సమితి నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు డా. మైపతి అరుణ్ కుమార్, జాతీయ ఉపాధ్యక్షుడు పోడెం బాబు, ఏఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి తదితరులను మార్గమధ్యంలో అడ్డుకుని



పోలీస్ స్టేషన్లకు తరలించి బైండోవర్ చేసినట్లు తెలిపారు. సమావేశ స్వేచ్ఛపై సందేహాలు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో సరైన విధానమా అని తుడుందెబ్బ నేతలు ప్రశ్నించారు. చిన్నస్థాయి సమావేశాలకు కూడా అనుమతి నిరాకరించడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. అడ్డంకులపై ఆందోళన. సమావేశ హక్కు, అభిప్రాయ స్వేచ్ఛకు భంగం కలుగుతోందని ఆరో పించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తుడుందెబ్బ ఉద్యమం కొనసాగుతుందన్న నేతలు. అన్ని అడ్డంకులను అధిగమిస్తూ తుడుందెబ్బ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశాన్ని త్వరలో మళ్లీ నిర్వహించనున్నట్లు డాక్టర్ మైపతి. అరుణ్ కుమార్ వెల్లడించారు.

# మోసపూరిత బడ్జెట్ను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది

**లాకావత్ నరసింహ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు**

**బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు త్రీవ అన్యాయం**

**ఆరు గ్యారంటీలు, 11 డిక్లరేషన్లు అన్నీ మోసమే**

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ఇది అంకెల గారడీ కాదు అంకెలనే మార్చడం. ఇదే కాంగ్రెస్ దగాకోరు తనానికి నిదర్శనం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత బడ్జెట్ను ప్రవేశపెట్టి వారి ప్రజలను మరోసారి మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లాకావత్ నరసింహ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నరసింహ నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ కేవలం అంకెల గారడి మాత్రమేనని అన్నారు. దీనివల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని పేర్కొన్నారు. దళితులు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీలకు ఈ బడ్జెట్ న్యాయం చేయలేదు అని విమర్శించారు. బడుగు బలహీన వర్గాల హక్కులను కాల రాసిన బడ్జెట్ ఇది.. ఒకవైపు 42 రాజకీయ రిజర్వేషన్ల విషయంలో మోసం చేశారు. మరోవైపు బడ్జెట్ కేటాయింపుల్లో కూడా బీసీలను తీవ్రంగా మోసం చేశారు అని మండిపడ్డారు. బడ్జెట్‌లో బీసీలకు కేవలం ..12,511 కోట్లు మాత్రమే కేటాయించడం త్రివ ద్రోహం, ప్రతి సంవత్సరం ..20 వేల కోట్లు ఇస్తామని చెప్పి, మూడు బడ్జెట్ లో కలిపి కేవలం ..33,116 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.



# ములుగు వార్త

## మొక్కలు నాటాలి.. ప్రకృతిని కాపాడాలి..

**మంత్రి సీతక్క.**

**అడవుల సంరక్షణతోనే భవిష్యత్ భద్రం.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** అడవుల సంరక్షణతోనే సుస్థిర భవిష్యత్తుకు పునాది పడుతుందని రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. స్వచ్ఛమైన ప్రాణవాయువుకు అడవులే మూలాధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పసరలో ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ పాల్గొన్నారు. అడవులే జీవనాధారం. అడవులు వర్షపాతం, పర్యావరణ సమతుల్యతకు కీలకమని, అవి లేకపోతే మానవ మనుగడకే ముప్పు ఏర్పడుతుందని మంత్రి హెచ్చరించారు. అటవీ నష్టం చేస్తే కఠిన చర్యలు. అడవులకు నిప్పు పెట్టడం, చెట్ల నరికివేత, వన్యప్రాణుల వేటపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు, యువత అటవీ సంరక్షణలో భాగస్వామ్యం కావాలని, ములుగు జిల్లాను దేశానికే ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు.



## మల్లూరు శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్న టీపీసీసీ అబ్జార్వ్ లు

మంగపేట మార్చి22, ప్రభాత వార్త.



మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో స్వయంభూ గా వెలిసిన శ్రీ హేమచల లక్ష్మి నరసింహ స్వామి వారి దర్శనం కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ జంద్రల్ సెక్రటరీ కొప్పుల ప్రవీణ్ కుమార్, ప్రసన్న కుమార్ శర్మ, రాష్ట్ర అబ్జార్వ్ గంపా వేణుగోపాల్ స్వామి గారి దర్శనం కు విచ్చేయగా ఆలయ అర్చక బృందం స్వామివారి చరిత్ర తో పాటుగా ఆలయ విశిష్టత తెలిపి ఆశీర్వచన చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, మాజీ చైర్మన్ తోట రమేష్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రంగారి సురేష్, పూజారి సమ్మయ్య, మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, బసరికాని హరికృష్ణ, గడ్డం చిరంజీవి పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం కాదు..పార్టీ కార్యకర్తలకే ప్రభుత్వం

**క్రికెట్ టోర్నమెంట్‌ను రాజకీయం చేస్తుండ్లు పోలీసులే**

**ప్రధాన ఆధారంగా ప్రభుత్వం నడుస్తోంది**

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**మల్హర్ రావు, మార్చ్ 22, ప్రభాత**మండలంలోని కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పుట్ట మదన్న ఫ్రెండ్లీ యూత్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గస్థాయి పుట్ట మదన్న ప్రీమియం లీడ్ సీజన్ 1 ప్రారంభోత్సవ కార్య క్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ,మాజీ ఎమ్మెల్యే లు గండ్ర వెంకటరమణ రెడ్డి, పుట్ట మధూకర్, మాజీ జెడ్పీ ఛైర్మన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్, భీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి లతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా క్రీడాభిమానుల కోసం నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్‌ను రాజకీయం చేయడం సరైంది కాదన్నారు. రాజకీయాలు మాట్లాడే వేదిక కాకపోయినా పరిస్థితులు మాట్లాడేలా చేస్తున్నాయన్నారు. ప్రజలు ఎన్నుకోబడని ప్రభుత్వం ప్రజల కోసం పనిచేయాలే కానీ పార్టీ కార్యకర్తలు, నాయకుల కోసం పనిచేయడం ఏంటని ప్రశ్నించారు. ఏ రాజకీయ పార్టీకైనా నాయకులు, కార్యకర్తలు, అభిమానలు ఉండటం సహజమని, అయితే ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి అనుకూలంగా ఉన్న వారిని ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఒక్క మంథని లోనే కాదు యావత్తు తెలంగాణ రాష్ట్రంలో ఇదే పరిస్థితి ఉందన్నారు. ఏనాడు లేని విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు రాజకీయాల్లో పెడదోరణి కన్పిస్తోందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాలనే సంకల్పంతో మహేష్‌రెడ్డి నిర్వహిస్తున్న టోర్నమెంట్‌కు వివక్ష చూపుతున్నారని, మహేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని నమ్మి గొప్పగా పని చేశారని, మహేష్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడు అండగా ఉంటారని ఆయన భరోసా ఇచ్చారు.

**యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలే..**

**గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే**

నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. పుట్ట లింగమ్మ స్మారకంగా మల్హర్ మండలం కొయ్యూర్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పుట్ట మధన్న ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశదేశాల్లో నేడు జరుగుతున్న ఏ క్రీడాపోటీల్లో మనం విజయం సాధించలేదని, కానీ క్రికెట్‌లో మాత్రం మనవాళ్లు సత్తా చాటుతున్నారని, అలాంటి క్రికెట్ పట్ల మక్కువ చూపాలన్నారు. ప్రస్తుత పరిస్థితులతో ప్రతి మనిషి అనారోగ్యాల పాలు అవుతున్నారని, అలా కాకుండా ఫిజికల్‌గా ఫిట్‌గా ఉండేలా ఇటు వ్యాయామం, అటు క్రీడలు ఆడాలని ఆయన సూచించారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పోరాట పటిమకల్గిన నాయకుడని, ఆయన యువతను ప్రోత్సహించేలా అనేక కార్యక్రమాలు చేపడుతుంటాడని కొనియాడారు. తాను మంథని ఎమ్మెల్యేతో అనేక ఏండ్లు కలిసి పని చేసినా ఆయనతో అనుబంధం ఆ కార్యక్రమం మట్టుకే ఉంటుందని, కానీ పుట్ట మధూకర్ అలా కాదని, ఒక్కసారి పరిచడం అయితే జీవితాంతం పలుకరిస్తూనే ఉంటా రన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రత్యర్థుల ఎత్తులకు పై ఎత్తులు వేసి విజయం సాధించుకునే దిశగా ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన ఈసం దర్భంగా పిలుపునిచ్చారు. అధికారం కోసం అనేక హామీలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన మూడో బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండి చేయి చూపించారని ఆయన ఎద్దేవా చేశారు.

**నమ్మినోళ్లను నట్టేట ముంచడం ఎమ్మెల్యే నైజం**

**పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే**

అధికారం...పదవుల కోసం నమ్మినోళ్లను నట్టేట ముంచడం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ నైజమని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కొయ్యూర్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఆయన సభాధ్యక్షత వహించి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు రామా యణం, మహాబారతం చదివి అర్థం చేసుకోవడం కంటే దుద్దిళ్ల కుటుంబ చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలోని అరవై ఏండ్ల నుంచి ఇరువై ఏండ్ల వయస్సు వాళ్లంతా అమాయకంగా ఉండటం మూలంగానే మోసం చేస్తున్నారని, అందులో కుంభం మహేష్‌రెడ్డి అనే యువకుడు ఒకడని అన్నారు. హైదరాబాద్‌లో ఏదో చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవించే మహేష్‌రెడ్డి ఈ ప్రాంతంలో యాక్టివ్ ఉండటంతో అసెంబ్లీ ఎన్నికల సమయంలో దుద్దిళ్ల శ్రీధర్, ఆయన సోదరుడు శ్రీనులు క్యాప్చర్ చేసి పార్టీలో చేర్పించుకున్నారని తెలిపారు. అటుతర్వాత దుద్దిళ్ల గెలుపు కోసం మహేష్‌రెడ్డి ఎంతో కృషి చేశారని, దుద్దిళ్ల శ్రీధర్ గెలిస్తే తనలాంటి వాళ్లకు న్యాయం జరుగు తుందని బావించి ఎంతో కష్టపడ్డాడని తెలిపారు. అయితే మంత్రి అయిన తర్వాత మహేష్‌రెడ్డికి గొప్ప బహుమానం ఇచ్చాడన్నారు. తన గెలుపులో ప్రముఖపాత్ర ఉన్న మహేష్‌రెడ్డికి సాయం చేయకుండా ఉన్న ఆధారాన్ని తొలగించాడని గుర్తు చేశాడు, ఇలా మూడు ఓట్లు ఉన్న కుటుంబం అనేక మందిని నమ్మించి మోసం చేస్తున్నారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలని, క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకు రావాలన్న సంకల్పంతో ఈ టోర్నమెంట్‌కు శ్రీకారం చుట్టారన్నారు. గొప్పగా ఆలోచన చేసిన మహేష్‌రెడ్డి, వేముల శ్రీశైలం, మంథని లక్ష్మణ్‌రావు, బుర్రి నాగరాజులను ఆయన అభినందించారు.

**పుట్ట మధన్న అందరికి ఆదర్శం...రాకేష్‌రెడ్డి**

విజయం కోసం ప్రయత్నం చేసే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధన్న అందరికి ఆదర్శమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాకేష్‌రెడ్డి అన్నారు. కొయ్యూర్‌లో జరిగిన పుట్ట లింగమ్మ స్మారక క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంబోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల్లో ఒక విశ్వాసం కల్పించడంలో, యువతలో స్ఫూర్తిని నింపడంలో పుట్ట మధన్న ఆత్మ విశ్వాసం ఎంతో గొప్పదన్నారు. రాష్ట్ర పెద్దనాయకుడైన మంత్రి శ్రీధర్‌బాబు గురించి ఇప్పుడిప్పుడే తెలుస్తోందని, ఐస్‌తో చంపే వ్యక్తి అని అన్నారు. మంథనిలో ఫ్యాక్షనిజం కంటే పెద్ద పోరాటం జరుగుతోందని అర్థం అవుతుందన్నారు. అయితే యువతతో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేయడం అభినంద నీయమని, గ్రామీణ ప్రాంతాల్లోనే గొప్ప క్రీడాకారులు ఉంటారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరిలో టీం స్పిరిట్ ఉండాలని, జట్టుగా ఉండి పోరాటం చేస్తేనే విజయం సాధించగలమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి..**

**జక్కు శ్రీహర్షిణీ రాకేష్,**

**మాజీ జెడ్పీ చైర్ పర్సన్**

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని పెంపొందించు కోవాలని, ఆ దిశగా టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని భూపాలపల్లి మాజీ జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ అన్నారు. మల్హర్ మండలం కొయ్యూర్‌లో నిర్వహించిన పుట్ట లింగమ్మ స్మారక క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ టోర్నమెంట్ పోరాట పటిమను స్ఫూర్తిగా ఇచ్చిందన్నారు. నిర్వాహకులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో ఫస్ట్ విన్నర్‌కు తాను ప్రైజ్ మనీ ఇస్తామని ప్రకటించారు. అలాగే ఇండియన్ విమెన్ క్రికెట్ టీం ఉన్నట్లుగానే ఈ ప్రాంతంలోని ఆడబిడ్డలకు సైతం క్రికెట్‌లో కోచింగ్ ఇచ్చి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. క్రికెట్ నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్నవారికి కోచింగ్ ఇవ్వాలని, అందుకు తనవంతు సహకారం అందిస్తామని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# బడ్జెట్ తో ప్రజలను మోసం చేశారు

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి,**

**రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి..**

**భూపాలపల్లి రూరల్, మార్చి 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ డొల్ల బడ్జెట్ అని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఎద్దేవా చేశారు.. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ బడ్జెట్ తో ప్రజలకు వెన్నుపోటు పొడిచారని, గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో ప్రజాసంక్షేమానికి పెద్దపీటవేసి రైతం గానికి అపూర్వమైన పదకంగా రైతుబంధును ప్రవేశపెట్టారని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు భిన్నమైన పాలన అందిస్తామని చెప్పి ఆర్ గ్యారంటీ ల పేరుతో హామీలు ఇచ్చి గ్యారెంటీ కార్డులను ఇంటికి పంపిణీ చేసి ప్రజలలో విశ్వాసం కల్పించి ప్రజల ఓట్లు వేసుకొని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అన్నారు.. ఏ ప్రభుత్వానికైనా ఐదేళ్ల కాలంలో ఐదు సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉందని ఈ ప్రభుత్వం ఇప్పటికే మూడుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిందని అంటే దాదాపు 60 శాతం పదవి కాలం పూర్తయిందని అధికారంలోకి వచ్చే ముందు వంద రోజులలోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని వాటికి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారని మొదటి క్యాబినెట్ సమావేశంలోనే ఈ పథకాలకు చట్టబద్ధత తీసుకొచ్చినట్లు చెప్పిన అది కేవలం నాటకంగా మిగిలిపోయిందని ఎద్దేవా చేశారు.. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ బడ్జెట్ లో మార్పులు చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి తగిన నిధులు కేటాయించాలని ఆరోగ్యాన్ని అమలు కోసం చర్యలు తీసుకోవాలని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యతను మాట్లాడారు.. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కటుకం జనార్ధన్, మున్సిపల్ మాజీ చైర్మన్ సిగ్గం వెంకటరాణి సిద్దు, టిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నూనె రాజు, పిల్లలమర్రి నారాయణ, జిల్లా యూత్ నాయకుడు పోలవేణి మహేందర్ యాదవ్, జిల్లా మహిళా నాయకురాలు మాదాసు తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

ప్రభాత వార్త వాజేడు



మండలంల పరిధిలోని పూసురు గ్రామ పంచాయతీకి 20లక్షల వ్యయంతో ప్రభుత్వం మంజూరు చేసిన సి సి రోడ్లను ఆదివారం పూసురు సర్పంచ్ దబ్బకట్ల సుమన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనం గారు సర్పంచ్ లుగా రాష్ట్రంలో పదవి భాద్యతలు స్వీకరించిన వెంటనే గ్రామాలలో వివిధ రకాల అభివృద్ధి పనులు ముమ్మరంగా మొదలయ్యాయని ఇది కాంగ్రెస్ ప్రభుత్వా నికి దిక్సుచి అని గత ప్రభుత్వాల కాలంలో లేని అభివృద్ధి ఈప్రభుత్వం లో జరుగుతున్నదని అన్నారు ..కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో చేసే అభివృద్ధిని ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేక ప్రభుత్వం పై అవాకులు చవాకుల మాటలు మాట్లాడుతున్నారని ఇకనైనా ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్య క్రమాలలో ప్రతిపక్ష పార్టీలన్నీ భాగస్వామ్యం కావాలని పూసుర్ సర్పంచ్ దబ్బకట్ల.సుమన్ అన్నారు..పూసుర్ గ్రామ పంచాయితీ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం గోదావరి తీరంలో రాబోయే పుష్క రాలను దృష్టిలో ఉంచుకుని పుష్కర ఘాట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మించాలని అన్నారు ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీ వార్డ్ మెంబర్ తోలెం. రవీందర్,కాంగ్రేస్ పార్టీ నాయకులు ..జాడి.ఎల్లయ్య, వాసం.హరికృష్ణ, జనగం.కేశవరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజలు సహకరించాలి

**.. ..ఎస్సై సతీష్**



**చిట్యాల, 22 ప్రభాతవార్త.** శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు ప్రజలు సహకరించాలని ఎస్సై పోచంపల్లి సతీష్ కోరారు. ఈమెరకు మండలంలోని ఒడితల గ్రామంలో ఆదివారం రాత్రి సిసిటివి కెమెరాలు, సైబర్ నేరాలపై ప్రజలతో అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామస్తులు ,శాంతి భద్రతలు సామాజిక అంశాలపై పలు కీలక సూచనలు చేశారు. దొంగతనాల అదుపునకు సిసిటివి కెమెరాలు మూడవ కన్నులా పనిచేస్తాయని ఎస్ఐ తెలిపారు. ప్రతి వీధిలో, ముఖ్య కూడళ్లలో కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు .దీనివల్ల నేరస్తుల త్వరగా పట్టుకోవచ్చని ఆయన గ్రామస్తులకు వివరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తత ఉండాలని, నేటి డిజిటల్ యుగంలో అమాయక ప్రజలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలియజేశారు. లింకులు క్లిక్ చేయవద్దని, ఓటిపి లు ఎవరికీ చెప్పకూడదని సూచించారు. ఏదైనా మోసం జరిగితే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. రోడ్డు భద్రత మైనర్ డ్రైవింగ్ మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, ఇది ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, రోడ్డు నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. గంజాయి, గుడుంబా రహిత గ్రామంగా ఒడితలను ముందు వరుసలో ఉంచాలన్న అన్నారు. గ్రామంలో గంజాయి విక్రయాలు , గుడుంబా తయారీ వంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒడితల సర్పంచ్ భగవాన్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, కానిస్టేబుళ్లు సందీప్, లాల్ సింగ్, రంజిత్ మరియు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు మహోత్సవానికి బయలుదేరిన మండల రైతాంగం

**రాయపర్తి ప్రభాతవార్త మార్చి 22**

ముఖ్యమంత్రివర్యులు గారు చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభం చేయుచున్నారు,దీనికిగాను మండలం నుంచి సుమారుగా 250 మంది రైతులు నర్మెట్ట గ్రామం, సిద్దిపేట జిల్లా కు బయలుదేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గట్టుకల్లు గ్రామ సర్పంచ్ చెవ్వ కాశి రైతు లతో కలిసి బస్సులో బయల్దేరడం జరిగింది. మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రైతులను ఉద్దేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి పథకాల గురించి తెలియజేస్తూ మరియు ఆల్ ఆయిల్ ఫామ్ రైతులను ప్రోత్సహిస్తూ వారికి అన్ని విధాలుగా అందుబాటులో ఉండే విధంగా ఆయిల్ ఫ్యాక్టరీని ప్రారంభించడం జరుగుతుంది. మరియు రైతులకు పంట పెట్టుబడి సహాయం నిధి కూడా రైతు భరోసాను గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా



విడుదల చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్నటువంటి రైతులు మహిళా సంఘాలు ప్రజా పనీళ్ల వ్యవసాయ అధికారులు పాల్గొనడం జరిగింది.

## రెండేళ్ల పాలనలో ఎమ్మెల్యే మార్క్ ఏదీ

**( పరకాల ప్రభాతవార్త**

)పరకాల నియోజకవర్గాన్ని నర్సంపేట కన్నా మెరుగైన మార్క్ కనిపించేలా అభివృద్ధి చేస్తానని రెండేళ్ల క్రితం అన్నమాట. పరిశీలన పేరా సందర్శించిన ప్రాంతాలలో చేయాల్సిన పనులను సత్వరం చేపట్టాలని అధికారులను ఆదేశించిన అధికారులు బేఖాతర్ చేశారని పరకాల ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. లోతట్టు ప్రాంతాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, మమతానగర్ ప్రాంతంలో ఖాళీ ప్రాంతాల్లో పెరిగిన తుంగను, పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించడం గమనార్హం. ఆ మాటకు ఇప్పటికి ఏడాది దాటింది. అక్కడ ఒక్క తుంగ,ఒక్క పిచ్చిమొక్క పీకింది లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఆ వీధిలో ఉన్న నివాసులు చుట్టూ తిరిగి రోడ్డుకు రావాల్సిన దుర్భర పరిస్థితిలో జీవనం గడుపుతున్నారు. పాములు, తేళ్లు లాంటి విషకీటకాల నడుమ సంసారాలు కొనసాగిస్తున్నారు. దోమల గుంపు మధ్య రాత్రులు గడుపుతున్నారు. అయినా రెండేళ్ల కాలంగా పురపాలక సంఘం కౌన్సిలర్ గానీ,కమిషనర్ గానీ తీసుకున్న చర్యలు శూన్యం. కనీసం నడువడానికి రహదారి వరకైనా తుంగను పిచ్చి మొక్కలను తొలగించి దారి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. అయితే మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రస్తుత ఎమ్మెల్యే ప్రకటించి గెలిపించుకుంది. ఆయన హయాంలో నర్సంపేటలో చేసిన అభివృద్ధిని గుర్తించిన పరకాల నియోజకవర్గ ప్రజలు రెండున్నర ఏళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పట్టం కట్టారు. అయినా ఈ రెండున్నర ఏళ్ల కాలంలో అధికార పార్టీలో వర్గాలు ఏర్పడ్డాయి తప్ప వర్క్ లు మాత్రం జరగకపోవడం పట్ల ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా లోతట్టు ప్రాంతాలకు తొలి ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి పనులు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని ఆయా ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి భూమి పూజ

**భీమదేవరపల్లి: మార్చి 22 (ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి విగ్రహ దాత పూదరి రాజు గౌడ్, గౌడకులస్తులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ గౌడ సంఘ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మార్క అనిల్ గౌడ్ మాట్లాడుతూ ఈ గ్రామంలో విగ్రహానికి ఏర్పాటుకు సహకరించిన విగ్రహ దాత పూదరి రాజు గౌడ్ కి అభినందనలు తెలియజేశారు. అనంతరం మండల లో ఉన్న గౌడ సోదరులు, బడుగు బలహీన వర్గాల వారిని కలుపుకొని పోతూ బహుజన సమాజ స్థాపనకు అందరూ కృషి చేసే దిశగా దక్కన్ నేల మీద దళిత బహుజన సామ్రాజ్యాన్ని ఏర్పాటు ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని కోరారు. 350 సంవత్సరాల క్రితమే ప్రజాస్వామ్య పాలన ఏ విధంగా ఉంటుందో ఐదు సూత్రాలతోని తెలియచెప్పిన వారు ఉన్నారంటే అది ఒక సర్వాయి పాపన్న అని అన్నారు. సామాన్య కళారీ వృత్తిని నమ్ముకొని కిలాసపురం మారుమూల గ్రామంలో జన్మించి గోల్కొండ కోటను జయించడం మనం గర్వంగా చెప్పుకుంటున్నామని సర్వాయి పాపన్న చరిత్ర లండన్ లో ఉందని ఆ చరిత్ర గొప్పతనాన్ని దేశానికి చాటు చెప్పే విధంగా మనం ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్రకు చత్రపతి శివాజీ ఎలానో మన తెలంగాణలో మొగల్ సామ్రాజ్యాన్ని



ఎదిరించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. నలుగురుతో ప్రారంభమైన సైన్యం 13 వేలకు పైగా సైన్యాలను నిర్మించుకొని భీమదేవరపల్లి కూటవేటు దూరంలో ఉన్న సైదాపూర్ మండలం , కొమ్ము గుట్ట దగ్గర తన ఆనవాళ్లు ఉన్నాయని గుర్తు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కొమ్ముగుంటలో సుమారుగా ఐదు కోట్లతో 20 అడుగుల సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం అభివృద్ధి పనులు కూడా చేపట్టడం జరిగిందని ఉన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ సర్పంచ్ నేతుల చంద్రమోహన్, గౌడ సంఘం మండల అధ్యక్షులు బుర్ర సమ్మయ్య గౌడ్, కొత్తకొండ గౌడ సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు పూదరి కుమార స్వామి గౌడ్ ,గౌడ సంఘం నాయకులు పచ్చిమట్ల శ్రీకాంత్, పూదరి రవీందర్ గౌడ్, పూదరి సమ్మయ్య గౌడ్,కోతి రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, ఊస కోయిల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ముప్పారంకు 60 ఇందిరమ్మ ఇండ్లు

**ధర్మసాగర్, మార్చి 22 (ప్రభాతవార్త)**

ముప్పారం గ్రామానికి రెండో విడతలో 60 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఆదివారం గ్రామంలో పలువురిని పరామర్శించిన అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గుంటుపల్లి రేణుక అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి పనులపై చర్చిస్తూ,ముప్పారం నుంచి దేవునూరు వెళ్లే రహదారిని గ్రామ పరిధి వరకు(కుడ) ద్వారా డబుల్ లైన్ సీసీ రోడ్డుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షలు,కుర్మ కమ్యూనిటీ హాల్‌కు రూ.5 లక్షలు మంజూరు చేస్తానన్నారు.త్వరలోనే స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణం చేపడతామని తెలిపారు.రానున్న రోజుల్లో పద్మశాలి,ముదిరాజ్ భవనాలకు



రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి, వార్డు సభ్యులు కృష్ణవేణి,సాగర్ జయ,మాజీ సర్పంచ్ వెంకట్రాజం,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,నేతలు మహేందర్ రెడ్డి రమేష్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కోతి సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**పరకాల మార్చి 22 (ప్రభాతవార్త )**

పరకాల పట్టణంలోని బిఆర్ఎస్ నాయకుడు చెన్న ఉమాపతి ఉమామహేశ్వరీ చిన్న కూతురు సనా సారీ ఫంక్షన్ కార్యక్రమానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లాధర్మా రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు శనిగరం నవీన్, బిఆర్ఎస్ పట్టణ మహిళ అధ్యక్షురాలు గంట కళావతి తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.






## బడ్జెట్‌లో మహిళలకు మొండిచేయి

**పరకాల మార్చి 22 (ప్రభాతవార్త )**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మహిళలను నిరాశ పరిచిందని టిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి ఒక ప్రకటనలో విమర్శిoచారు. రాష్ట్రంలోని మహిళలకు మళ్ళీ మొండి చెయ్యి చూపింది కాంగ్రెస్ సర్కార్ అని కాంగ్రెస్ అధికారం లో వస్తే 100 రోజుల్లో మహాలక్ష్మి ౹్మ పథకంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు ఇస్తానని చెప్పారు డిగ్రీ చేసిన ప్రతి ఆడబిడ్డకు స్కూటీలు, పెండ్లి అయిన ఆడబిడ్డకు కళ్యాణలక్ష్మి ౹్మతో పాటు తులం బంగారం ఇస్తామన్నారన్నారు.అధికారంలోకి వచ్చి 28 నెలలు అవుతున్న ఇంకా హామీ నెరవేరుస్తలేరని ఆరోపించారు , ఈ బడ్జెట్లోనైనా మహాలక్ష్మిలకు ప్రతి నెలకు 2500 రూపాయలు, ఆడపిల్లలకు స్కూటీలు, పెండ్లి అయిన ఆడబిడ్డకు కల్యాణ లక్ష్మీ ౹్మతో పాటు తులం బంగారం ఇస్తానని హామీ చెప్తారేమోనని మహిళలు ఎదురు చూసారని అన్నారు . ఈ బడ్జెట్లోనైనా మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారేమోనని కానీ ఈ సారీ కూడ తమకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చెయ్యి చూపింది అని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత 2 ఏళ్లు లాగే ఈ సారీ కూడా బడ్జెట్ కాగితాలకే పరిమితం అవుతుంది అని, ఈ సారీ కూడ బడ్జెట్లో మహిళలకు నిరాశ కలిగిందని కళావతి తెలిపారు.

## రైతు భరోసా నిధులు విడుదల పట్ల రైతుల హర్షం

**హసన్ పర్తి, మార్చి 22, ప్రభాతవార్త.**

రాష్ట్ర ప్రభుత్వం కష్ట కాలంలో రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకు మండల రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రి మండలి కి ఎమ్మెల్యే కేఆర్ .నాగరాజు కి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, మొత్తం రైతు భరోస కు 9,000 కోట్లు కేటాయించడం పట్ల రైతుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని మరోసారి చాటుకోవడం జరిగిందని తెలిపాడు .తొలి విడత లో ఒక ఎకరం వరకు ఉన్న రైతులకు 3590 కోట్లు ఆదివారం విడుదల చేయడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశాడు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కొరకు కృషి చేస్తూ రైతులకు రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు భరోసా, ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా రైతులు పండించిన పంటలు కొనుగోలు చేస్తూ రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయడం జరుగుతుందని గుర్తు చేశాడు. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పక్షాన సురేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపాడు

## ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసిన ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ ఐ ప్రవీణ్ కుమార్



**భీమదేవరపల్లి/ఎల్కతుర్తి: మార్చి 22 (ప్రభాతవార్త)**

తరచు ప్రమాదాలు జరుగుతున్న స్థలాలను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసిన ఎల్కతుర్తి పోలీస్ లు ఆదివారం సి ఐ పులి రమేష్, ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ ఎల్కతుర్తి నుండి రోడ్డు కు ఇరు వైపులా కరీంనగర్ ,సిద్దిపేట ,హన్మకొండ రహదారులకు వెళ్లే దారులకు, ఎల్కతుర్తి సెంటర్ వద్ద ప్రమాదాల హెచ్చరిక బోర్డుల ను ఏర్పాటు చేశారు. వాహనధారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సిఐ పులి రమేష్ వాహనదారులకు సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,సంబంధించిన అన్నీ డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని తెలియజేసినారు . ఈ కార్యక్రమంలో అఖిల్ ,శ్రీనివాస్ ,శ్రీధర్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రపంచానికి గంగదేవిపల్లిని పరిచయం చేసిన మహనీయుడు రాజమోళి

## మంత్రి సీతక్కఘనంగా సంస్మరణ సభ..

## సేవలను స్మరించిన నేతలు, గ్రామస్తులు

*గీసుగొండ, మార్చి 22 ప్రభాతవార్త.*

వరంగల్ జిల్లాలోని గంగదేవిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ కూసం రాజమోళి సంస్మరణ సభను బాలవికాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై రాజమోళి సేవలను స్మరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "రాజమోళి లేరనే వార్త ఎంతో బాధాకరం. గంగదేవిపల్లిని ప్రపంచానికి పరిచయం చేసిన రూపశిల్పి ఆయన. గ్రామాన్ని కేవలం భౌతిక అభివృద్ధి దిశగా కాకుండా సామాజికంగా అభివృద్ధి పథంలో నడిపించిన మహనీయుడు" అని పేర్కొన్నారు. వారి ఆశయాలు అత్యున్నతమైనవని, సాధారణ వ్యక్తులకు అందనివని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో, రాజమోళి సర్పంచ్‌గా ఉన్నప్పుడు 2009లో కలిసి నేపాల్ పర్యటనకు వెళ్లిన విషయాన్ని గుర్తుచేసుకున్న మంత్రి, ఆయన కార్యనిర్వహణ సామర్థ్యం, నిజాయితీ, దూరదృష్టి తనను ఎంతో ప్రభావితం చేశాయని చెప్పారు. ఆయన ఆలోచనలు సామాజిక అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. రాజమోళి స్ఫూర్తితో అభివృద్ధి చెందిన గంగదేవిపల్లి గ్రామం నేడు ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందిందని, దీనికి ఆయన కృషి, గ్రామ ప్రజల సహకారం, బాలవికాస్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల పాత్ర ప్రధాన కారణమని తెలిపారు. ప్రస్తుత సర్పంచ్ కూడా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. తెలంగాణలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులకు ,రాజమోళి పరిపాలన విధానం, గ్రామాభివృద్ధి నమూనాను పరిచయం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో నిర్వహిస్తున్న 99 రోజుల శిక్షణా కార్యక్రమాల్లో ఆయన విధానాలను చేర్చాలని సూచించారు. రాజమోళి ఆశయాలను నిలబెట్టేందుకు ఆయననుస్మరించుకునేందుకు వారి పేరును రైతు వికాస కేంద్రం ట్రైనింగ్ కాలేజీకి పెట్టేందుకు గ్రామస్తుల కోరిక మేరకు తనవంతు కృషి చేస్తానని, అవసరమైతే ముఖ్యమంత్రితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామాభివృద్ధికి సంబంధించిన అవసరాలను మెమోరాండం రూపంలో సమర్పించగా, వాటిని దశలవారీగా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, రాజమోళి లాంటి సంఘసంస్కర్త లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. గ్రామానికి, రాష్ట్రానికి ఆయన తెచ్చిన పేరు అమోఘమని కొనియాడారు. పర్యావరణ పరిరక్షణ, సామాజిక మార్పులో ఆయన చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. తన వ్యక్తిగత గుర్తింపు కోసం కాకుండా సమాజ మార్పు కోసం కృషి చేసిన మహనీయుడు రాజమోళి అని అన్నారు. బాలవికాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి మాట్లాడుతూ, రాజమోళితో తనకు మూడు దశాబ్దాల అనుబంధం ఉందని తెలిపారు. ఆయన కృషితో గంగదేవిపల్లి గ్రామం దేశం దాటి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని చెప్పారు. ప్రపంచంలోని 90కు పైగా దేశాల ప్రతినిధులు గ్రామాన్ని సందర్శించడం ఆయన నాయకత్వానికి నిదర్శనమని అన్నారు. రాజమోళి ఆశయాలను నిలబెట్టే క్రమంలో గ్రామంలోని ప్రతి ఇంటికి 'మహాగని' మొక్కలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆ మొక్కల పెంపకం ద్వారా ఆయన ఆలోచనలు తరతరాలకు కొనసాగుతాయని పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో ప్రతి కుటుంబానికి పండ్ల మొక్కలను కూడా అందజేయనున్నట్లు చెప్పారు. ఈ సంస్మరణ సభలో జిల్లా అడిషనల్ కలెక్టర్, డీఆర్డీఓ రామ్‌రెడ్డి, ఇతర జిల్లా, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, బాలవికాస్ మహిళా సమాఖ్య సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.






## ముఖ్యమంత్రి చేతుల మీదుగ వీడియో కాన్ఫరెన్స్ లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం.

*గీసుగొండ ప్రభాతవార్త.*

ఈరోజు ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు గీసుగొండ



మండలంలోని మొగిలిచర్ల రైతు వేదికలో దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా ప్రత్యక్ష ప్రసారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ , రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని వీక్షి ంచడానికి మీరంతా వచ్చి విజయవంతం చేయవలసిందిగా మండల వ్యవసాయ అధికారి పి హరిప్రసాద్ బాబు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడడం జరుగుతుందని అధికారి తెలిపారు.

# కాంగ్రెస్ బడ్జెట్ అంకెల గారడీ అంతా డొవ్లర్ధన్నపేట బీఆర్ఎస్ నేతల ధ్వజం

*వర్ధన్నపేట/మార్చి 22 ప్రభాత వార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలను నిరాశకు గురిచేసిందని, ఇది పూర్తిగా అభివృద్ధి శూన్యమైన జీరో బడ్జెట్ అని వర్ధన్నపేట బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు తుల్లా కుమారస్వామి, గోధుమల మధుసూదన్ విమర్శించారు. ఆదివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎం.ఎం.ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో వారు మాట్లాడుతూ

**ఆరు గ్యారంటీలు.. అన్నీ మాటలే**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా, ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని వారు ఆరోపించారు. మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న హామీ ఊసే లేదని మండిపడ్డారు. నిరుద్యోగులను ఊరించిన జాబ్ క్యాలెండర్ ప్రస్తావన బడ్జెట్‌లో లేకపోవడం దారుణమన్నారు యువ వికాసం,జాబ్ క్యాలెండర్ ఊసే లేదని హెద్దేవా చేశారు. కౌలు రైతులపై ఈ ప్రభుత్వానికి కనికరం లేదని, రైతుబంధు సకాలంలో అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని గత ప్రభుత్వం పారదర్శకంగా రైతు బంధు ఇచ్చేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అని ఎగ్గట్టిందని రైతులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ హయాంలోనే అసలైన అభివృద్ధిగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారుమాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి మాట్లాడుతూబడ్జెట్ కోతలు వివక్ష ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్లో గత బడ్జెట్ కంటే ఈసారి భారీగా కోతలు విధించడాన్ని వారు తప్పుబట్టారు. అంతేకాకుండా, ఎస్.డి.ఎఫ్ నిధులు కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులకే కేటాయిస్తూ పక్షపాత ధోరణి ప్రదర్శిస్తున్నారని, గతంలో మంజూరైన రోడ్ల పనులకు కూడా నిధులు విడుదల చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం రోజురోజుకూ సన్నగిల్లుతోందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్స్ సిలివేరు కుమారస్వామి,తిరుపతి సురేష్,నాయకులు శ్రీధర్,నవీన్,జన్ను రాములు,శ్రీధర్,రవీందర్,పిట్టల రాజు,శ్రీనివాస్,భిక్షపతి ,సారంగపాణి, వసంత్ నాయక్,పూర్ణచందర్,వీరన్న,వంశీ, పాల్గొన్నారు.



## కోట ప్రవీణ్‌ను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి..

*గీసుగొండ ప్రభాతవార్త.*

గీసుగొండ మండలం గొర్రెకుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు కోట ప్రవీణ్ అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా కోట ప్రవీణ్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న చల్లా ధర్మారెడ్డి, ఆయనకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.అదేవిధంగా కుక్కముడి సాంబయ్యను కూడా ఆయన పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ రిఫైనరీ ప్రారంభోత్సవానికి తరలిన వర్ధన్నపేట రైతులు

*వర్ధన్నపేట/మార్చి 22 ప్రభాత వార్త*

వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు, రైతులు సిద్ధిపేట జిల్లాకు బయలుదేరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా, నంగునూరు మండలం నర్మెట్ట వద్ద జరుగుతున్న రైతు ఉత్సవాలు నూతన ఆయిల్ ఫామ్ రిఫైనరీ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి వీరు తరలి వెళ్లారు.ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు, ఏఈఓ రాజేందర్ సమన్వయంతో ఈ పర్యటన ఏర్పాటు చేయబడింది. వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు సత్యం, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో ఇల్లంద, కట్రియాల, రామోజీ కుమ్మరిగూడెం తండా గ్రామాలకు చెందిన రైతులు బస్సుల్లో రైతు సదస్సు కు బయలుదేరారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం జిల్లా నాయకుడు మరుపట్ల సాయికుమార్, మైదము బుచ్చి మల్లు, మార్కెట్ డైరెక్టర్ ఎద్దు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎద్దు రాజేంద్ర ప్రసాద్, గుంటి కుమారస్వామి, రాజామల్లా రెడ్డి, వెంకటరమణ రెడ్డి, పసునూరి జగన్, మంద భాస్కర్, జోగుల పరుశురాములు, దుప్పెల్లి ఏలీయా, పెంచాల హేమలత, అబర్ల నిర్మల, బొమ్మెర పద్మ, ఎద్దు రజిత,మైదం రజిత తదితరులు పాల్గొన్నారు.



# జనగణన ప్రక్రియలో ఖచ్చితత్వం కీలకం..

**- మూడురోజుల పాటు టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగణన -2027 ఫేస్-1 గృహాల జాబితా, గృహ గణన (హెచ్ఎల్ఓ) నిర్వహణలో భాగంగా నూతనంగా ఎంపికైన టెక్నికల్ అసిస్టెంట్లు, జనాభా లెక్కల ఛార్జ్ క్లర్క్‌లకు ఆదివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై నూతనంగా ఎంపికైన వారికి పలుకీలక సూచనలు చేశారు. ఈ




సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన -2027 ఫేస్ -1 గృహాల జాబితా, గృహ గణన (హెచ్ఎల్ఓ) కింద టెక్నికల్ అసిస్టెంట్, జనాభా లెక్కల ఛార్జ్ క్లర్క్‌లకు శిక్షణ కార్యక్రమం ఆదివారం నుంచి మూడు రోజుల (22వ తేదీ నుంచి 24వ తేదీవరకు) పాటు ఉంటుందని పేర్కొన్నారు. జనగణన దేశ అభివృద్ధికి ముఖ్యమైన ప్రాథమిక సమాచార సేకరణ ప్రక్రియ అని తెలిపారు. ప్రతీవివరాన్ని ఖచ్చితంగా నమోదు చేసే విధానాన్ని, అలాగే



టెక్నికల్ అసిస్టెంట్లు సాంకేతిక పరికరాల వినియోగంపై పూర్తి అవగాహన కల్పించాలని, డేటా సేకరణలో పారదర్శకతపై, ఇతర వివరాలపై మీరందరూ ఈ శిక్షణలో ప్రతి అంశాన్ని నిశితంగా వినాలని, బాగా నేర్చుకోవాలని ఆకాంక్షిస్తూ, శుభాకాంక్షలతో ప్రోత్సహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సీపీఓ చినకోట్యా నాయక్, శిక్షకులు రవి నాయక్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

దేవరుప్పుల, మార్చి 22 ప్రభాతవార్త :

పేద ప్రజలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. ఆదివారం దేవరుప్పుల మండలానికి చెందిన 44మంది లబ్ధిదారులకు రూ.17,30,500 విలువైన ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పాలకుర్తి మండల క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పేదల పక్షాన నిలిచే ప్రభుత్వమే నిజమైన ప్రజాస్వామ్య ప్రభుత్వమని, ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీఒక్కరికీ సీఎం



రిలీఫ్‌ఫండ్ సహాయం అందిస్తున్నదని స్పష్టం చేశారు. గతంలో ప్రజలు ఎదుర్కొన్న అన్యాయాలు, వివక్షలు ఇకలేవని, ప్రస్తుతం పారదర్శకంగా, న్యాయంగా సహాయం అందుతున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల కష్టసమయంలో వెంటనే స్పందించి ఆర్థికంగా ఆదుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకత అని తెలిపారు. కార్యక్రమంలో దేవరుప్పుల మండల బీసీసెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు భూక్య సజ్జన్, మండలనాయకులు బోనగిరి యాకన్న, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీనాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

**- ఆహార నాణ్యతలో రాజీలేదు**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

తరిగొప్పుల, మార్చి 22 ప్రభాతవార్త :

విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ఎటువంటి రాజీ లేదని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హెచ్చరించారు. జిల్లాలోని తరిగొప్పుల మండలపరిధిలో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. గుడ్ల నాణ్యతను



నీటిలోవేసి పరీక్షించి, సరైన ప్రమాణాలు పాటిస్తున్నారా? అని పర్యవేక్షించారు. అలాగే పప్పులు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల నాణ్యతను తనిఖీచేసి, మెరుగైన ప్రమాణాలను పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు ఇచ్చే అరటిపండ్లను తూకంవేసి, తగిన పరిమాణంలో ఇస్తున్నారా? అని పరిశీలించారు. వంట గదిలో ఉడికించిన అన్నం, కూరల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించి, శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని, పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతపై



ప్రత్యేక శ్రద్ధవహించాలని ఆదేశించారు. అదే విధంగా గ్యాస్ సిలిండర్ సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఈనేపథ్యంలో పదోతరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. రేపటి ఇంగ్లీష్ పరీక్షకు ప్రణాళికతో సన్నద్ధం కావాలని సూచించారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ప్రోత్సహిస్తూ, విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ పరిశీలనలో ఇంగ్లీష్ సీఆర్టీ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఆవు మృతి

దేవరుప్పుల, మార్చి 22 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలంలోని రామరాజుపల్లిలో శనివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షం కురిసింది. గ్రామానికి చెందిన ఉప్పునూతుల నాగరాజు అనే రైతుకు చెందిన ఆవుపై పిడుగుపడడంతో మృత్యువాత పడింది. ఈ సందర్భంగా రైతునాగరాజు మాట్లాడుతూ



పిడుగుపడి ఆవుమృతి చెందడంతో సుమారు రూ.80వేల మేర నష్టపోయినట్టు తెలిపాడు. ఆర్థిక సాయం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# జనగామ వార్త



## ఈనెల 24న కొడకండ్ల అంగడి వేలం

కొడకండ్ల, మార్చి 22 ప్రభాతవార్త :



కొడకండ్ల మండలకేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతీ గురువారం నిర్వహించే అంగడివేలం ఈనెల 24న జరుపనున్నట్లు సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1, 2026 నుండి మార్చి 31, 2027 వరకు పశువులు, గొర్రెలు, మేకలు, కూరగాయలు, బట్టలు, పండ్లు, మొదలగు వాటి క్రయవిక్రయాల సుంకం వసూలు చేసుకునే హక్కుకోసం బహిరంగ వేలం నిర్వహించబడుతుందని వివరించారు. ఈనెల 24, మంగళవారం రోజు ఉదయం 11గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తారని తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ఇరవై వేల రూపాయలు డి.డి. లేదా నగదు రూపంలో ఈనెల 23న సాయంత్రం 4గంటల లోపు కార్యాలయంలో చెల్లించి రశీదు పొందాలని, టెండర్ షెడ్యూల్ ధర రూ.1,000/గా నిర్ణయించబడిందని ఆమె తెలిపారు. గతంలో పంచాయతీకి బాకీఉన్న వారు వేలంలో పాల్గొనడానికి వీలుండదని వివరించారు. వేలంపాటలో ఖరారైనవారు పాట మొత్తంతో పాటు అదనంగా 2శాతం ఆదాయపుపన్ను చెల్లించాల్సి ఉంటుందని, నిర్ణయించిన ధరల ప్రకారమే అనగా ఉదాహరణకు ఎద్దు/గేదెకు రూ.320/, మేక/గొర్రెకు రూ.160లు సుంకం వసూలు చేయాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సందేహాల నివృత్తికి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## బ్రహ్మోత్సవాలకు సర్పంచ్ కోడూరి విరాళం



బచ్చన్నపేట, మార్చి 22 ప్రభాతవార్త :

కొన్నెగ్రామంలోని కోదండ రామస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు సర్పంచ్ కోడూరి స్వర్ణలత శివకుమార్ రూ.20వేల విరాళం అందించారు. బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలో గత 15సంవత్సరాలుగా గ్రామంలో శ్రీ కోదండరామస్వామి ఆలయానికి రంగులు వేయించేందుకు గాను గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ కమిటీతో మాట్లాడి రూ.70వేలు ఇప్పించి గ్రామ సర్పంచ్‌గా తనవంతుగా అదనంగా రూ.20వేలు విరాళంగా ఇచ్చి దేవాలయాలపై వారికి ఉన్న తన ఉదార స్వభావాన్ని చాటుకున్నాడు. పురోహితులు మినలాపురం హనుమంతరావు కూడా తనవంతుగా 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారన్నారు. అదేవిధంగా ఉప సర్పంచ్ చల్లకమలాకర్ రూ.10వేలు తనవంతుగా అందించారు. కార్యక్రమంలో తాటికొండ రామాంజనేయులు, మాజీ ఎంపిటిసి మల్లసిద్ధి రాములు, వేము ల లక్ష్మణ్ గౌడ్ , అంబాల ప్రభాకర్‌గౌడ్, కలకుంట్ల స్వామి, వేముల సం పత్, పాతకోటి సత్తయ్య, కూచన బాలకృష్ణ, ఆలయ పూజారి సిద్ధార్థశర్మ పాల్గొన్నారు.

## వట్టిపల్లిలో ఘనంగా జల దినోత్సవం

మర్రిగూడ, మార్చి22, ప్రభాతవార్త :

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా వట్టిపల్లి గ్రామంలో జల దినోత్సవం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకోసం నీటిని పొదుపుగా వాడాలని, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామస్తులకు నీటి పొదుపుపై అవగాహన కల్పించారు




# నిబంధనలు ఉల్లంఘించి తవ్వకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

### -చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్

నర్సంపేట,మార్చి 22,ప్రభాతవార్త

నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై తవ్వకాలు జరిపితే అట్టి వారిపై చర్యలు తప్పవని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్ హెచ్చరించారు. ఆదివారం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ మెయిన్ రోడ్డు,ద్వారక పేట మెయిన్ రోడ్డు నందు ఎలాంటి అనుమతులు లేకుండా ఎయిర్టెల్ నెట్వర్క్ వారు భారీ వైబ్రేటర్ మిషన్ వాహనంతో కేబుల్స్ వేసేందుకు తవ్వకాలు చేయగా అనుమతి లేకుండా,నిబంధనలకు విరుద్ధంగా రోడ్లను తవ్వడం వల్ల వాటర్ పైప్లైన్ పలిగిపోవడంతో చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మున్సిపాలిటీ



నుండి సరైన అనుమతి తీసుకోకుండా రాత్రికి రాత్రే తవ్వకాలు జరపడం సరైనది కాదు అంటూ మండిపడ్డారు.పగిలిన పైప్ లైన్లను వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నిబంధనలు ఉల్లంఘించి తవ్వకాలు జరిపిన ఎయిర్టెల్ నెట్వర్క్ యాజమాన్యంపై మున్సిపల్ చైర్ పర్సన్ పోలీసులకు ఫిర్యాదు చేసి,వారిపై పల్లు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయించారు.ఇక ముందు మిషన్లతో తవ్వకాలు జరపవకూడదని,ప్రవేట్ సిబ్బంది చేతే పనులు చేయించాలని వారు హెచ్చరించారు.రేపటిలోగా దెబ్బతిన్న పైప్లైన్లకు మరమ్మతులు పూర్తి చేయించి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్స్ బీరం భరత్ రెడ్డి,హనుమకొండ శ్రీధర్, బాణాల ప్రసన్న శ్రీనివాస్, పొన్నాల మనీషా ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాట ప్రభాకర్,కీసర వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మెరుగు కిరణ్,ఉప్పుల శాలూమ్, దేవోజ్ హేమంత్,చీకటి శివమణి,మున్సిపల్ టౌన్ వాటర్ లైన్ ఇంచార్జ్ కాట శ్రీను, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సకలకోటికి నీరే ప్రాణాధారం



నర్సంపేట,మార్చి 22,ప్రభాతవార్త

మానవాళితో పాటు సకలకోటి జీవరాశులకు,వృక్షాలకు నీరే ప్రాణాధారం అని స్వచ్ఛంద సంస్థల అధ్యక్ష,ఉపాధ్యక్షులు గిరిగాని సుదర్శన్ గౌడ్,ఎర్రబోయిన రాజశేఖర్ అన్నారు.ఆదివారం ప్రపంచ నీటి దినోత్సవ సందర్భంగా ఏ.ఎస్.ఆర్,ప్రతిభ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గౌడ సంఘం ప్రక్కన నివాసం ఉన్నటువంటి మహిళలకు నీటి వాడకం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువ ఉంటుందని,తద్వారా భూగర్భజలాలు అడుగంటిపోతాయని వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు.భూమి మీద ఉన్న మొత్తం నీటిలో మానవాళికి ఉపయోగపడేది 2.5శాతం మిత్రమే అని మిగతా 97.5 శాతం ఉపయోగపడని సముద్రపు ఉప్పు నీరే.కాబట్టి,ప్రజలు ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి పొదుపుగా వాడుకోవాలని, భూగర్భజలాలను కాపాడుకోవాలని, భవిష్యత్ తరాలను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో స్వయంకృషి సంస్థ బాధ్యుడు బెజ్జంకిప్రభాకర్,వెంకటస్వామి,వారి,నాడెం ఉప్పలమ్మ,మాధవి,శ్వేత,స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి ఆలయంలో బోర్‌ను ప్రారంభించిన టిసిసిసి సభ్యులు

నర్సంపేట,మార్చి 22,ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్‌లో గల పెద్దమ్మ తల్లి దేవాలయనికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో,దేవాలయం కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఆదివారం టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ పెద్దమ్మ తల్లి దేవాలయం కార్యవర్గ సభ్యులందరితో కలిసి నూతన మోటార్‌ను ప్రారంభించారు.ఆలయానికి వచ్చే భక్తులకు నీటి ఎద్దడి కలగకుండా ఉండేందుకు,ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీరు మరియు ఇతర అవసరాల బోర్ మోటార్‌ను అందజేసిన గౌరవ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు.భవిష్యత్తులో కూడా



దేవాలయానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తామని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దమనుషులు ముత్యాల సతీష్,కొలువుల వెంకటేశ్వర్లు, కటా ప్రభాకర్, 27వ వార్డు కౌన్సిలర్ ములకల సాంబయ్య వినోద,మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ గండు గిరి,యువజన కాంగ్రెస్ నాయకులు పంబి వంశీ కృష్ణ,ములకల మనీష్,దేవోజు హేమంత్, చీకటి శివమణి,ఆలయ కార్యవర్గ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమాన్ని విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

చెన్నారావుపేట,మార్చి 22,ప్రభాతవార్త



రాష్ట్ర బడ్జెట్లో తగిన నిధులు కేటాయించక ప్రభుత్వం బీసీల సంక్షేమాన్ని విస్మరిస్తుందని అమీనాబాద్ సొసైటీ మాజీ చైర్మన్ బీసీ నాయకులు మురహరి రవి అన్నారు.ఈ మేరకు మండల కేంద్రంలో పేటలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి న రాష్ట్ర బడ్జెట్ బీసీలకు అన్యాయం చేశారన్నారు.గత బడ్జెట్లో కేటాయించిన నిధులను సగం కూడా ఖర్చు చేయరు ఇప్పుడు కూడా బడ్జెట్లో బీసీలకు ఏ ఒక్క కులానికి కూడా వ్యక్తిగత లోన్లు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ విధానాన్ని మార్చుకొని బీసీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.లేని పక్షంలో ఆందోళన చేపడతామన్నారు.

# డిబిఎం 38 కాలువతో ప్రతి రైతుకు నీరు అందేలా చేస్తాం

### -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
### -చివరి ఆయకట్టు రైతుకు నీరు అందేలా చేస్తాం
### -రైతులు ఎవరు అధైర్య పడవద్దు
### -రైతులకు రెండు పంటలకు నీరు అందేలా చేస్తాం

దుగ్గొండి,మార్చి 22,ప్రభాతవార్త

డిబిఎం 38 కాలవతో ప్రతి రైతుకు నీరు అందేలా చేస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.మండలంలోని బల్వంతపూర్ గ్రామంలో ఆదివారం డిబిఎం 38 కాలువ నీరును విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చేస్తామన్నారు.రెండు పంటల నీరు కోసం ఎవ్వరు అధైర్య పడవద్దన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా



చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలుస్తూ నిరంతరం సేవలు అందేలా చేస్తామన్నారు.రైతులు గత కొద్ది రోజులుగా కాలువ లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు.గ్రామ రైతులు నీరు కోసం ఇబ్బందులు లేకుండా కాలువను ఏర్పాటు చేస్తామన్నారు.ప్రతి కార్యకర్త పార్టీకోసం నిరంతరం సైనికుడిలా పాటుపడాలన్నారు.రాష్ట్ర



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు.గ్రామగ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ బూర రాధికహేమచంద్, భూర రాధిక, హేమంత్, మాజీ సర్పంచ్ ఎర్ర యాదిరెడ్డి, పార్వతమ్మ, బరిగెల నర్సింరావు తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డు కౌన్సిలర్‌కి సన్మానం

నర్సంపేట,మార్చి 22,ప్రభాతవార్త



10వ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్‌కి సన్మానం చేశారు.ఆదివారం పెరుమాండ్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 10వ వార్డు కౌన్సిలర్‌గా గెలిచిన హన్మకొండ శ్రీధర్‌కి 9వ వార్డు,10వ వార్డు సభ్యులు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసి,సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో రాజు,గోగుల ప్రభాకర్‌రెడ్డి,గోడిశాల గిరినాథ్, కటకం సత్యనారాయణ,బూర వేణు,ఉడుగుల శ్రీనివాస్,శంకర్,సంతోష్,రమేష్,శివ,చిన్నూ,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ తాపీ మేస్త్రి సంఘంలో అధ్యక్ష పదవి ఎన్నికలు

నర్సంపేట,మార్చి 22,ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో ఆదివారం ఉదయం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రక్కన భవన నిర్మాణ తాపీ మేస్త్రి సంగం నర్సంపేట కార్యాలయం నందు అధ్యక్ష పదవి ఎన్నికలు నిర్వహించగా కాటా బోయిన సాంబయ్య 46 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గెలుపొందిన సాంబయ్య మాట్లాడుతూ ఎన్నికల అధికారులు కుమారస్వామి ఉప సాంబయ్య లక్క నరేందర్‌లు నిర్వహించగా రుద్రారపు పైడయ్య అనంతగిరి రవి,కాటబోయిన సాంబయ్యలు బరిలో ఉండగా 328 ఎన్నికలలో పాల్గొనగా కాటబోయిన సాంబయ్యకు 185 రుద్రారపు పైడయ్యా కు 137 అనంతగిరి రవికి 06 ఓట్లు బ్యాలెట్ బాక్స్ యందు ఎన్నికల నిబంధన ముద్ర గుర్తుపై సూచిస్తూ సమయపాలన పాటిస్తూ సజావుగా ఎన్నికలు ముగించగా సంఘ అభివృద్ధి ప్రదాతలు లక్క కొమురయ్య,లక్క చంద్రయ్య



విగ్రహాలకి పూలమాల సమర్పించి స్థానిక కనకదుర్గమ్మ ఆలయంలో టెంకాయలు సమర్పించి నాతోటి కార్మికులతో ర్యాలీగా నగరంలో పర్యటించడం జరిగిందని అన్నారు.

# మైనర్లకు పొగాకు, గుట్కాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఎస్ఐ పోచంపల్లి సతీష్ హెచ్చరిక.**



**చిట్యాల, మార్చి 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని, కిరాణం షాపు, పాన్ షాపు ల యజమానులు మైనర్లకు పొగాకు, గుట్కాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం పోలీస్ స్టేషన్ లో ఆదివారం కిరాణా షాపు యజమానులు, పాన్ షాపు యజమానులతో ఎస్ఐ సతీష్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిషేధిత పొగాకు, గుట్కాల వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదాలు ఉంటాయని పేర్కొన్నారు. మైనర్ బాలురకు ఇలాంటి ఉత్పత్తులను విక్రయించరాదని వ్యాపారస్తులకు ఆదేశాలు జారీ చేశారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిబంధనలను కఠినంగా అమలు చేయాలని కోరారు. నిబంధనలను అతిక్రమించి, అక్రమంగా పొగాకు, సిగరెట్, గుట్కాలను విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కిరాణా షాపుల ఎదుట తప్పకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలు దోహదపడతాయని పేర్కొన్నారు. మత్తు పదార్థాల బారిన పడి యువత నిండు జీవితాలను పాడు చేసుకోరాదనీ హితవు పలికారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్సై కోరారు. సమావేశంలో ఎస్సై 2 హేమలత, హెడ్ కానిస్టేబుల్ సురేందర్, వ్యాపారస్తుల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ముఖ్య అంశాలు:

మైనర్లకు విక్రయాల నిషేధం: 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న యువకులకు ఎట్టి పరిస్థితుల్లోనూ గుట్కా, సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తులను విక్రయించకూడదని ఎస్ఐ కఠినంగా ఆదేశించారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిబంధనను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు.

కఠిన చర్యలు: నిబంధనలు అతిక్రమించి మైనర్లకు మత్తు పదార్థాలు లేదా పొగాకు ఉత్పత్తులు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సీసీ కెమెరాల ఏర్పాటు: ప్రతి కిరాణా షాపు యజమాని తమ షాపు వద్ద మరియు షాపు పరిసర ప్రాంతాలు కవర్ అయ్యేలా విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇది నేరాల నియంత్రణకు మరియు షాపుల భద్రతకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.

# జయశంకర్ వార్త

## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అమలు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**



**చిట్యాల, మార్చి 22 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని అన్నారు. ఆడపిల్లల వివాహ సందర్భంగా అర్హులైన వారందరికీ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా రూ లక్ష అందించి వారికి ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితులకు ఆర్థికంగా సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించి అమలు పరుస్తుందని చెప్పారు. 63 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ 28.23 లక్షల విలువ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాపాడేది ఐ ఎన్ టి యు సి...

**భూపాలపల్లి రూరల్, మార్చి 22, ప్రభాతవార్త:**



సింగరేణి కార్మికుల హక్కులు సంక్షేమానికి సమర్థంగా కాపాడగల సామర్థం కేవలం ఐ ఎన్ టి యు సి కి మాత్రమే ఉందని రాష్ట్ర కార్యదర్శి పసునూటి రాజేందర్ మాట్లాడారు.. ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో మెడికల్ బోర్డు నిలిపివేత అంశంపై స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బోర్డు నిలిపి వేయలేదని చెప్పినప్పటికీ సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి పునరుద్ధరణ చేయించాలేని స్థితిలో ఉన్న ఎఐటియుసి పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు.. సింగరేణి కార్మికుల హక్కులు సంక్షేమానికి సమర్థంగా కాపాడగల సామర్థం కేవలం ఐఎన్టీయూసీకి ఉందని పేర్కొన్నారు.. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ఆదాయ పన్ను మాఫీ ,కార్మికులకు సంత ఇంటి పథకం అమలు బోర్డు పునరుద్ధరణ వంటి కీలక అంశాలను నిరంతరం ప్రభుత్వం దృష్టికి ఐఎన్టీయూసీ తీసుకెళ్తుందని మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యలపై జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సమస్యల పరిష్కారానికి కృషి కొనసాగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రత్నం సమ్మిరెడ్డి, బ్రాంచ్ నాయకులు కుడుదుల శంకర్, నవీన్ కుమార్, శ్రీనివాస్, సంతోష్ కుమార్, శ్రీనివాస్, రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు..

## ఏడు లారీల లోని డీజిల్ చోరీ.

**లబోదిబోమంటున్న ఓనర్లు...పోలీస్ స్టేషన్ కూతవేటు దూరంలో సంఘటన...ఓనర్ల ఫిర్యాదు.**





**చిట్యాల, మార్చి 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పాత మార్కెట్ స్థలంలో పార్కింగ్ చేసిన ఏడు లారీల్లోని డీజిల్ ను గుర్తు తెలియని వ్యక్తులు లూటీ చేశారు. ఈ మేర కు లారీల ఓనర్లు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. లారీల ఓనర్లు దానవీర రమేష్, బాలరాజు, దుద్దేటి రమేష్, కూస ఆనంద్, పుట్టగొడుగుల రాకేష్, నిమ్మల రాజగోపాల్, మోతే శ్రీనివాస్ లు అసోసియేషన్ గా ఏర్పడి. ప్రజల అవసరాలను బట్టి లారీలను కిరాయికి పంపుచున్నారు. లారీలను పాత మార్కెట్ లో నిత్యం పార్కింగ్ చేస్తూ ఉన్నట్లు చెప్పారు. గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి లారీల ట్యాంకుల్లోని డీజిల్ ను అపహరించి ఖాళీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 50 వేల విలువ డీజిల్ అపహరణకు గురైనట్లు చెప్పారు. అయితే ఈ సంఘటన పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో జరగడం కొసమెరుపు. లారీ ఓనర్లు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిసింది.

# పురగిరి క్షత్రియ పెరిక సంఘం అధ్యక్షుడిగా భారత శ్రీనివాస్ ఎన్నిక..

**భూపాలపల్లి రూరల్, మార్చి 22, ప్రభాతవార్త:**



భూపాలపల్లి పట్టణంలో టౌన్ పురగిరి క్షత్రియ పెరిక సంఘం కమిటీ ఎన్నికలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా అధ్యక్షుడు సూరం రవీందర్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలను సక్రమంగా నిర్వహించి, కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అర్బన్ కమిటీ అధ్యక్షుడిగా భారత శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బాదం శ్రీధర్, కోశాధికారిగా ముద్దసాని కిరణ్ ఎన్నికయ్యారు. నూతనంగా గడిగొప్పుల భాస్కర్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, ఎన్నికైన కమిటీ సభ్యులకు సంఘ పెద్దలు, సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన భారత శ్రీనివాస్ మాట్లాడుతూ, భూపాలపల్లి ప్రాంతంలోని పెరిక కులస్తుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. సంఘ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమాజంలో ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా తీసుకుని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లం చంద్రయ్య, గోవిందుల శ్యామ్, కారుకూరి గౌరయ్య, కానిగంటి, గొల్ల రాజు, కొమరయ్య, బరపటి రాలింగు శ్రీ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కొత్త కమిటీ ఆధ్వర్యంలో సంఘం మరింత అభివృద్ధి చెందాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు..

# పేదలకు అండగా సిఎం రిలిఫ్ ఫండ్

**మొగుళ్లపల్లి, మార్చి22 , ప్రభాత వార్త:**



నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 56 మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలను అమలు చేసి సీఎం రేవంత్ రెడ్డి పేదలకు అండగా నిలుస్తున్నారని అనారోగ్యం కారణంగా ఆసుపత్రి పాలైన ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలన్నీ ఈ పథకానికి దరఖాస్తు చేసుకొని లబ్ది పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సునీత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, సంపెల్లి నర్సింగరావు, స్థానిక సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ తక్కళ్లపల్లి రాజు, నడిగోటి రాము, ఎండి రఫీ, పోలీనేని లింగారావు క్యాతరాజు రమేష్, యారా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో అంకెల గారడి తప్పా అంకెలు కనిపించడంలేదు

## -బడ్జెట్ మోసపూరితమైంది
## -బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన బడ్జెట్ మోసపూరితమైందని ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని తిరుగమనంలోకి నెట్టేవిధంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి సత్యవతిరాథోడ్‌తో కలసి మాట్లాడుతూ బడ్జెట్‌లో అంకెల గారడి తప్పా అంకెలు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారెంటిలు, 11 డిక్లరేషన్‌లు అన్ని మోసమేనని బడ్జెట్ కాంగ్రెస్ దగాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. రైతుభరోసా పెంపుపై స్పష్టత ఇవ్వలేదని, రూ.12వేల హామి అమలు అవుతుందో లేదోనని చెప్పలేకపోయారని, మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని అమలు చేయలేదని, తులం బంగారం పేరుతో పేద ప్రజలను మోసం చేశారని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదని, ఆసరా పెన్షన్‌లు పెంచలేదని, ఉద్యోగులు, నిరుద్యోగులు, కార్మికులు, ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీలందరికి ఈ బడ్జెట్ తీరని ద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ చరిత్రలో ఇంత దగాపూరితమైన బడ్జెట్‌ను ఎక్కడా చూడలేదన్నారు.



బడ్జెట్‌లో పెన్షనర్లు, ఉద్యోగులకు నిరాశే ఎదురైందన్నారు. బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, మరోవైపు 42శాతం రాజకీయ రిజర్వేషన్ల విషయంలోను మోసం చేశారని, బడ్జెట్‌లో కేవలం 12,511కోట్లు మాత్రమే కేటాయించి ద్రోహం చేసిందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి, రవిచందర్ రెడ్డి, రాంమోహన్‌రెడ్డి, ముత్యం వెంకన్నగౌడ్, శ్రీనివాస్‌యాదవ్, నాయిని రంజిత్, మహబూబ్‌పాషా, అశోక్, గుండా రాజశేఖర్, పద్మరాము నాయక్, నరేష్, రమ్య, లాలయ్య, రవి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు

### -ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం,మార్చి22,ప్రభాతవార్త:



మండలంలోని అర్హులైన పేదలందరికి ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేసిందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండలంలోని జగత్రావుపేట గ్రామ పంచాయతీ బీరోని మడవ గ్రామానికి చెందిన గంగరబోయిన కలమ్మ-సాయిలుకు చెందిన ఇందిరమ్మ ఇల్లు మంజూరి అవడంతో గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామి ఇచ్చినట్లు సర్పంచ్ మోహన్ తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్, జగత్రావుపేట ఉపసర్పంచ్ నర్సింహరావు, భాస్కర్, రామచంద్రపురం సర్పంచ్ వనితమంగిలాల్, కస్తూరినగరం సర్పంచ్ రవి, చర్లపల్లి సర్పంచ్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ విదేశాంగ విధానాన్ని విడనాడాలి

మహబూబాబాద్ టౌన్,మార్చి22,ప్రభాతవార్త:

ప్రజలకు నష్టం కలిగిస్తున్న విదేశాంగ విధానాన్ని ప్రధాని మోడీ విడనాడాలని, యుద్ధ నివారణకు ప్రజలు ఒత్తిడి తీసుకరావాలని టిపిటిఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఉపాధ్యాయులు, ప్రజల సమస్యలపై అధ్యాయనం చేయాలనే లక్ష్యంతో చైతన్యవేదికను ఏర్పాటు చేసి తాత్కాళిక కార్యదర్శిగా సోమ విష్ణువర్ధన్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అమెరికా-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో యుద్ధోన్మాదం - భారతదేశంపై ప్రభావం అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో మైస శ్రీనివాస్ మాట్లాడుతూ యుద్ధం ప్రభావం అనేక దేశాలపై పడుతుందని, ఇప్పటికే భారతదేశంలో వంటగ్యాస్, పెట్రోల్ ధరలు పెరిగాయని, భవిష్యత్తులో ఇలాగే కొనసాగితే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. యుద్ధం విషయంలో ప్రధాని మోడీ




అనుసరిస్తున్న వైఖరి దేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కవిత, రమేష్, విష్ణువర్ధన్, శ్రీశైలం, ఐలయ్య, సాంబయ్య, సాయిబాబు, ఉపేందర్, జనార్ధన్, రవీందర్, శ్రీనివాస్, కిషన్, బిక్షపతి, రామలింగారెడ్డి, యాకయ్య, బాబురావు, విద్యాసాగర్, ఆదినారాయణ, ప్రభాకర్, వీరస్వామి, పవన్, సంపత్, నర్సింహరావు, మురళి, రాజు, పాషా, శ్రీనివాస్, సురేష్, గోవర్ధన్, క్రాంతి, రఫిక్, విజయ్ రాజ్, మోహన్, బాలాజి, శ్రీను, రవి, రంజిత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసి నాయకుల అక్రమ అరెస్ట్‌ను ఖండించాలి

బయ్యారం,మార్చి22,ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూ నిర్వాసితులకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఖమ్మం పట్టణ బంద్‌కు పిలుపునిచ్చి అంబేద్కర్ నగర్‌లో శాంతియుతంగా బంద్ నిర్వహిస్తున్న సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి నాయ కులు ఆవునూరి మధు, బండారి ఐలయ్య, రాజేంద్రప్రసాద్, ప్రకాష్, లక్ష్మినారాయణ, మోహన్‌రావు,



జానకి, లక్ష్మి, వెంకన్న తదితరులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. భూదాన్ భూముల కూల్చివేతలో ఇళ్లు కోల్పోయిన వారందరికి ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లను కట్టించాలని, వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్ట్ చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఇచ్చిన సూచనలను అమలు చేస్తూ చితశుద్ధిని నిరూపించుకోవాలని లేనియెడల ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## యువతకు క్రికెట్ కిట్ అందజేత

**గార్ల,మార్చి22,ప్రభాతవార్త:** మండలంలోని పెద్దికిష్టాపురం సర్పంచ్ గంగావత్ రాంసింగ్ నాయక్ ఏడువేల విలువైన క్రికెట్ కిట్‌ను గ్రామ యువతకు ఆదివారం అందజేశారు. యువత విద్యకు తోడ్పాటు అందించడమే కాకుండా ఆర్థిక చేయూతను అందిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న సర్పంచ్ రాంసింగ్ నాయక్‌కు యువత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, యువత పాల్గొన్నారు.



## జాటోతు హుస్సేన్‌నాయక్ కుటుంబానికి పరామర్శ

బయ్యారం,మార్చి22,ప్రభాతవార్త:



జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్ తండ్రి లచ్చునాయక్ ఇటీవల మరణించగా ఆదివారం వారి నివాసానికి వెళ్లిన మంత్రి సీతక్క, బయ్యారం సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్, కోయగూడెం సర్పంచ్ లింగానాయక్, రాందాస్ నాయక్ లు లచ్చునాయక్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినట్లు సర్పంచ్ ప్రవీణ్‌నాయక్ తెలిపారు. హుస్సేన్‌నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ సమయంలో ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని లచ్చునాయక్ ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు.




## ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితంగా సాధారణ ప్రసవం

గార్ల,మార్చి22,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని కమ్యూనిటి ఆరోగ్యకేంద్రంలో ఓ గర్భిణీ స్త్రీకి సాధారణ ప్రసవాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు డాక్టర్ సతీష్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన గర్భిణి స్త్రీ గుండ్లపల్లి రమ్యను ఆరోగ్య కేంద్రానికి తీసుకరావడంతో వెంటనే అన్ని పరీక్షలు నిర్వహించి వైద్య సిబ్బందితో కలసి సాధారణ ప్రసవం చేయగా మగబిడ్డకు జన్మనిచ్చిందని తల్లి,బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సాధారణ ప్రసవాలు సురక్షితం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.స్వాతి, రజిని, స్పందన, హేమలత, ఉమామహేశ్వరి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఎస్టీ కమిషన్ సభ్యులుహుస్సేన్‌నాయక్‌కు పరామర్శ

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి22,ప్రభాతవార్త:



భారతదేశ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్ తండ్రి లచ్చునాయక్ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆదివారం గూడూరు మండలం మాచర్ల గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి లచ్చునాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం హుస్సేన్‌నాయక్‌ను పరామర్శించారు. ఆయన వెంట మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ ఎస్టీసెల్ పట్టణ అధ్యక్షులు శంకర్‌నాయక్, ఎస్.కె గఫూర్, లింగాల వీరభద్రంగౌడ్‌లు ఉన్నారు.

## పాకాల ఏటికి శ్రీరాంసాగర్ నీటిని విడుదల చేయాలి

గార్ల,మార్చి22,ప్రభాతవార్త:



పాకాల ఏటికి శ్రీరాంసాగర్ నీటిని విడుదల చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, గార్ల మండల వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గార్ల పాకాలా ఏటిలో రోజురోజుకు నీరు అడుగంటి పోవడంతో పరివాహక ప్రాంతాల్లో యాసంగి వరి పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి నెలలోనే ఏరు పూర్తిగా ఎండిపోవడంతో యాసంగి పంట సాగుచేసిన రైతులు ఆందోళన చెందుతున్నారని, ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి రైతాంగం సేద్యం చేస్తున్నారని, వరిపంట పూర్తిగా ఎండిపోకముందే శ్రీరాంసాగర్ నీటిని విడుదల చేసి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా మూగ జీవులు కూడా నీరు దొరకక అల్లాడుతున్నాయని తక్షణమే సంబందిత అధికారులు స్పందిచి నీటి విడుదలకు కృషిచేయాలన్నారు.

# కారుణ్య నియామక పత్రాలను అందజేసిన మంత్రి సీతక్క

*కొత్తగూడ మార్చి 22 ప్రభాత వార్త :*

మండల కేంద్రంలో ని ఐ టీ డీ ఏ గెస్ట్ హౌజ్ లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కారుణ్య



నియామక పత్రాలను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఐ టీ డీ ఏ పరిధిలో వివిధ కారణాలతో మృతి చెందిన 17 మంది ప్రభుత్వ ఉద్యోగుల మృతి చెందగా 3 కుటుంబాల, లబ్ధిదారులకు మంత్రి స్వయంగా నియామక పత్రాలను ఇవ్వడం జరుగుతుందని, విధి నిర్వహణలో ఉంటూ అకాల మరణం చెందిన ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడకూడదనే ఉద్దేశంతో, వారికి ఆసరాగా నిలిచేందుకు ప్రభుత్వం ఈ కారుణ్య నియామకాలను చేపట్టిందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గిరిజనశాఖ డిప్యుటీ డైరెక్టర్ దేశిరామ్ నాయక్, కల్తీ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ , పార్టీ నాయకులు పాలుగోన్నారు.

# చిన్నారి చికిత్సకు జేఎల్ఎన్ వై సి సాయం

*కొత్తగూడ మార్చి 22 ప్రభాతవార్త :*

మూడు నెలల పసి ప్రాయం లోనే ఊపిరితిత్తుల వ్యాధితో బాధ పడుతున్న మండలంలోని బూరుగు గుంపు గ్రామానికి చెందిన మల్లెల మహేష్, అశ్వినిల దంపతుల కూతురు చికిత్స కోసం జే ఎల్ ఎన్ వై సి ప్రతినిధులు తమ వంతు సాయం అందించేందుకు మానవత్వంతో ముందుకొచ్చారు. యూత్ క్లబ్ అధ్యక్షుడు మల్లెల రణధీర్ ఆధ్వర్యంలో యువకులు పాప తల్లిదండ్రులను ఆదివారం కలిసి రూ. 5 వేలు అందజేశారు. వారికి ధైర్యం చెప్పి పాప త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.

# హుస్సేన్ నాయక్ కు మంత్రి సీతక్క పరామర్శ

*గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త*

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ సోదరులను, వారి



కుటుంబ సభ్యులను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదివారం రాత్రి పరామర్శించారు. హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చు నాయక్ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. మంత్రి సీతక్క లచ్చు నాయక్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# జాతీయ రహదారి 563 పై ప్రయాణికుల నరకయాత్ర

## కాంట్రాక్టర్ నిరక్ష్యంతో నిత్యం ప్రమాదాలు

*వర్ధన్నపేట/మార్చి 22 ప్రభాత వార్త*

వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద నుండి వర్ధన్నపేట పట్టణం వరకు గల జాతీయ రహదారి 563పై ప్రయాణం ఇప్పుడు నరకప్రాయంగా మారింది. పేరుకు జాతీయ రహదారి అయినా, కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా జరుగుతున్న మరమ్మత్తు పనులు వాహనదారుల ప్రాణాల మీదకు తెస్తున్నాయి. కాంట్రాక్టర్ల బాధ్యతారాహిత్యం, అధికారుల పర్యవేక్షణ లోపం వెరసి ఈ రహదారి ఇప్పుడు ప్రమాదాలకు నిలయంగా మారింది.

**దుమ్ముతో అంధకారం కంకరతో ప్రమాదం**

తాత్కాలిక మరమ్మత్తుల పేరుతో రోడ్డుపై ఉన్న పాత డాంబర్‌ను పూర్తిగా తవ్వి తీయడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. వాహనాలు



వెళ్తున్నప్పుడు విపరీతంగా దుమ్ము లేస్తుండటంతో, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. దీనివల్ల డ్రైవర్లు అదుపుతప్పి ఒకరినొకరు ఢీకొంటున్నారు. రోడ్డుపై తేలిన కంకర చిప్పులు (చిప్స్) బైక్ నడిపేవారికి శాపంగా మారాయి. బ్రేక్ వేయగానే వాహనాలు అదుపుతప్పి కింద పడుతుండటంతో వాహనదారులు తీవ్ర గాయాలపాలవుతున్నారు.

**ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని..**

మరమ్మత్తులు ప్రారంభించి రోజులు గడుస్తున్నా, తవ్వి వదిలేసిన రోడ్డును బాగు చేయడంలో కాంట్రాక్టర్ నిరక్ష్యంల్ల వహిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో ఈ రహదారిపై ప్రయాణించడమంటే మృత్యువుతో పోరాడటమేనని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం కాంట్రాక్టర్ బరితెగింపుకు నిదర్శనమని వారు విమర్శిస్తున్నారు.

**అధికారులు స్పందించాలి**

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

మరమ్మత్తుల పేరుతో రోడ్డును అధ్వానంగా మార్చారు. నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అధికారులు తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయించాలి అని ప్రయాణికులు కోరుతున్నారు.



# పూర్వ విద్యార్థుల కలయిక.. పాఠశాలలో పండుగ వాతావరణం

*వర్ధన్నపేట/మార్చి 22 ప్రభాత వార్త*

దశాబ్దాల ఎడబాటు తర్వాత ఆ స్నేహితులంతా ఒక్కటయ్యారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. వర్ధన్నపేట శ్రీ అరబిందో హైస్కూల్‌లో 20012002 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది.

**గురువులకు ఘన సన్మానం**

ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గౌరవపూర్వకంగా సన్మానించుకున్నారు. ప్రధానోపాధ్యాయులు వాసుదేవరెడ్డితో పాటు ఉపాధ్యాయులు లక్ష్మణ్, సత్యం, ఓంకార చారి, సుధాకర్, మాధవిలను శాలువాలతో సత్కరించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. తమ వద్ద చదువుకున్న విద్యార్థులు నేడు సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉండటం ఎంతో గర్వంగా ఉందంటూ ఆనందం వ్యక్తం చేశారు.

సందడిగా సాగిన వేడు

పాత మిత్రుల రాకతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. తమ పాఠశాల రోజుల్లో చేసిన అల్లరి పనులు, తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు రోజంతా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సంతోష్ కుమార్, ఫణికుమార్, పరమేశ్వరి, మాధవి, ప్రదీప్, శ్రీధర్, గౌతమి తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## గోవుల సంరక్షణ అందరి బాధ్యత...

*తొర్రూరు మార్చి 22 ప్రభాతవార్త*

గోవుల సంరక్షణ అందరి బాధ్యతగా మారాలని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య,మిత్ర బృందం ప్రతినిధి కల్లూరి నాగేంద్ర చారి లు తెలిపారు. డివిజన్ కేంద్రంలోని వేణుగోపాలస్వామి గోశాల కు తొర్రూరు ఉన్నత పాఠశాల 1984-85 టెన్త్ బ్యాచ్ మిత్ర బృందం



ఆధ్వర్యంలో రూ. 60,116 విరాళంగా అందించారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. పెదగాని సోమయ్య, నాగేంద్ర చారిలు మాట్లాడుతూ...తొర్రూరు ఉన్నత పాఠశాల 1984-85 టెన్త్ బ్యాచ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపదలో ఉండే సహచర మిత్రులను ఆదుకోవడంతోపాటు సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాల పరంపర కొనసాగిస్తున్నామన్నారు. గోవుల సంరక్షణకు పాటుపడుతున్న స్థానిక గోశాలకు తోడ్పాటు అందించాలనే సంకల్పంతో ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ప్రకృతిలోని చెట్టూ చేమా, రాయీ రప్ప, పక్షులు, జంతువులు, మనకు అన్నీ పూజనీయాలే కానీ అగ్రస్థానం మాత్రం గోవుదేనన్నారు. సర్వ దేవతా స్వరూపమే గోవు అని,ముప్పయి మూడు కోట్ల దేవతలకు నిలయం గోవు శరీరం అన్నది మన నమ్మకమన్నారు. ప్రతి ఒక్కరూ గోవులను పూజించి గోమాత ఆశీస్సులు పొందాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం గోశాలల ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేయడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తంగిరాల శ్రీనివాసరావు, కేతిరెడ్డి యాకూబ్ రెడ్డి, పెండెం రమేష్, చిట్యాల వెంకన్న, మాచర్ల శంకర్, మడిపెద్ది కొమురయ్య, పడిపెద్ది సోమయ్య, దీకొండ వెంకటయ్య, ముత్తినేని రాజమల్లు, దురుసోజు నాగేశ్వరరావు, అనుమాండ్ల కుశలవరెడ్డి, కె. వెంకటరమణ, జన్నపురెడ్డి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ సాయం పేదలకు వరం... ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

*తొర్రూరు మార్చి 22 ప్రభాతవార్త*

సీఎంఆర్ఎఫ్ సాయం పేదలకు వరం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు 44, పట్టణానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు రూ. 20,20,500 లక్షల విలువచేసే చెక్కులను ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు. నిరుపేదల వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా అందిస్తున్న సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుపేదల ఇబ్బందులు గుర్తించి సీఎంఆర్ఎఫ్ సాయం తక్షణ మంజూరుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి లక్ష యంగా ముందుకు సాగుతున్నట్లు ప్రకటించారు. పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం వినూత్నమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్ ముద్దసాని సురేష్, నాయకులు పింగిలి ఉష, ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, ముద్దం విక్రమ్ రెడ్డి, బసన బోయిన రాజేష్ యాదవ్, ముద్దం మహబూబ్ రెడ్డి, ప్రతి కంఠం దేవేందర్ రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అరెస్టు అప్రజాస్వామికం

*గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త*

తుడుం దెబ్బ జిల్లా కమిటీ ఎన్నిక కొరకు కురవి వస్తున్న తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అరుణ్ కుమార్ ను అరెస్టు చేయడం అప్రజా



స్వామికమని, భారత రాజ్యాంగ హక్కులకు భంగం కలిగించే విధంగా పోలీసులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్య క్షులు పడగె నాగేశ్వరరావు ఖండించారు. గూడూరులో తుడుం దెబ్బ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ ఆదివాసి అనే భావనతో అణగదొక్కే ధోరణిలో పోలీసులు వ్యవహరించడం దారుణమన్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, పోలీసులు ఆపినంత మాత్రాన జిల్లా కమిటీ ఎన్నిక ఆగదని అన్నారు. జిల్లా కమిటీ ఎన్నిక తదుపరి తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సంజీవ్, సారయ్య, నర్సింగరావు, సునీల్, మహేందర్ పాల్గొన్నారు.

# హుస్సేన్ నాయక్ సోదరులకు పరామర్శ

*గూడూరు, మార్చి 22 ప్రభాతవార్త*

ఇటీవల పితృవియోగానికి గురైన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు



జాటోతు హుస్సేన్ నాయక్ సోదరులను, వారి కుటుంబ సభ్యులను ఆర్ ఇ డబ్ల్యూ ఏ జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ, జాతీయ బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుత్తోమాల మురళీధర స్వామి లు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చు నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మ, ప్రభాకర్ రావు, బాలాజీ పాల్గొన్నారు.

# 51 జీవో ను రద్దు చేయాలి : సీపీఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ

*కొత్తగూడ మార్చి 22 ప్రభాత వార్త :*

51 జీవో ను రద్దు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని సిపిఐ(ఎంఎల్ )న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గోపన్న డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని పాలడుగు కృష్ణ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనుబంధ సంస్థ అయిన అ ఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఫ్ టీ యు లో తెలంగాణ ఆదర్శ గ్రామ పంచాయితీ మున్సిపాల్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు గుగిళ్ల వెంకన్న,!!!మరియు గ్రామ పంచాయితీ కార్మికులు ఈ శ్రీనివాస్ మండల కార్యదర్శి, పి జాంపయ్య, వి పాపయ్య, బి అశోక్, ఈ సందీఫ్ వి కృష్ణ ప్రసాద్, జడి వెంకటేష్ కారోబార్, కే నాగేశ్వరరావు, టీ ప్రవీణ్ కుమార్, గుండె శ్రీను తదితర కార్మికులకు సీపీఐ ఎం ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గోపన్న ఆధ్వర్యంలో వై కె గ్రూపు నుండి చేరారు గోపన్న మాట్లాడుతూ.. సామాజిక భద్రత,ఉపాధి, ఉద్యోగ భద్రతల కోసం ఐక్యంగా పోరాడాలి.8 గంటల పని దినం పరిరక్షణకు ఉద్యమించాలి. కనీస వేతనం, సమన పనికి సమనవేతననికై పోరాడాలి. 51 బ్ని ను రద్దు చేయాలి.సీనియారిటీ కార్మికులను తొలగించకుండా విధుల్లోకి తిచుకోవలని మండల ఎంపిడిఓ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐఫ్ టీయు జిల్లా నాయకులు పసునూరి రాజ మల్లు, ఎఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి!!!సిద్దబోయిన జీవన్, ఎఐకేఎంఎస్ జిల్లా నాయకులు జిట్టబోయిన రామచంద్రు, పీవై ఎల్ జిల్లా నాయకులు వళ్లపు సాంబరాజు, చల్లా మహేందర్, కాసార్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ దీక్షకు తరలి రావాలి

*గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త*

ఎస్సీ సంక్షేమ పథకాల సాధన డిమాండ్ తో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 30న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద తల పెట్టిన నిరాహార దీక్ష కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ ఎల్లయ్య మాదిగ కోరారు. ఈ మేరకు ఆదివారం గూడూరులో నిర్వహించిన సమావేశంలో నిరాహార దీక్ష కరపత్రాలను



ఆవిష్కరించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం అంబేడ్కర్ అభయ హస్తం కింద రూ. 12 లక్షల ఆర్థిక సాయం వెంటనే అందించాలని, అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమి కేటాయించి జీవో నెంబర్ 58, 59 ప్రకారం పట్టాలు ఇచ్చి అమ్ముకునే హక్కు కల్పించాలని, కార్పొరేట్ విద్య సంస్థల్లో 25 శాతం ఉచిత విద్యను ఖచ్చితంగా అమలు చేయాలని, ఎస్సీ కార్పొరేషన్ కు రూ.15 వేల కోట్లు కేటాయించి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, లీడ్ క్యాప్ పునరుద్ధరించి తోలు పరిశ్రమ కు రూ. 10 వేల కోట్లు కేటాయించి మాదిగ యువతకు ఉపాధి కల్పించాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎస్సీలకు రూ. 5 లక్షల ఆర్థిక సాయంతో పాటు ఇసుక, స్టీల్, సిమెంట్ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న దీక్ష కార్యక్రమానికి ఎస్సీ కులాల్లో ఉన్న దళితులందరు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పోలేపాక యాకయ్య, జేరుపోతుల సాంబయ్య, హెచ్ శ్రీనివాస్, జన్ను నరసయ్య, బోడ సూరయ్య, నమిలి సాంబయ్య, చప్పట్ల రామ్, బోడ రవివర్మ, ఎల్లంకి వెంకన్న, ఎల్లంకి మల్లయ్య, బోడ సాయిరాం పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లికి బోనాల సమర్పణ

*గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త*

గూడూరు లోని బద్ది పోచమ్మ తల్లి గుడి పంచమ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోజు ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో, మామిడి తోరణాలు, పూలతో అలంకరించారు. అమ్మవారి విగ్రహానికి అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలతో అలంకరించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించగా వార్షికోత్సవ వేడుకల్లో సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, ఉపసర్పంచ్ చంటి స్వామి, పింగిలి శ్రీనివాస్, పెసరి శివ, బీరం శ్రీపాల్ రెడ్డి, బీరం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# ఏప్రిల్ మాసం లో గోవిందరాజుల జాతర

*గంగారం మర్చి 22,ప్రభాతవార్త*

గంగారం మండల కేంద్రంలోని బుర్కవారిగూడెంలో శ్రీ గోవిందరాజు పండుగ జరుపుటకు తలపతులు మేడ వంశీయులు ఆదివారం సమావేశం ఏర్పాటు చేసుకొని ఏప్రిల్ 8,9,10 తేదీలలో జాతర నిర్వహించుటకు తీర్మానం చేసారు, ఇట్టి జాతరకు మెడ వంశీయులు, జిల్లాలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తలపతి మేడ సమ్మయ్య అధ్యక్షులు మేడ భద్రయ్య, గ్రామ పెద్దలు బూర్కా చిన్న వెంకయ్య, వడ్డె కల్తీ రామయ్య, మేడ వశియులు పాల్గొన్నారు



# మిద్దె తోట సాగులో ఆమె దిట్ట ..

## రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో పురస్కారం.. బొల్లెపెల్లి వాసి చల్ల సుధ

*గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త*

మిద్దె తోట(రూఫ్ గార్దెనింగ్) సాగులో ఆమె తన ప్రతిభను ప్రదర్శించారు. రకరకాల కూరగాయలు, పండ్లు, పూల చెట్లను మక్కువతో సాగు చేసి తనకంటూ ఒక ప్రత్యేకతను సొంతం చేసుకున్నారు. పలు అవార్డులు, పురస్కారాలు అందుకున్నారు. తాజాగా రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో రైతు నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురస్కారాలు అందుకున్న 30 మందిలో తాను ఒకరిగా నిలిచి ఉమ్మడి వరంగల్ జిల్లాకు పేరు తెచ్చి పెట్టారు. ఆమే చల్ల సుధ. గూడూరు మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి చెందిన చల్ల యాకూబ్ రెడ్డి, సుధ దంపతులు వ్యాపార రీత్యా గత



కొంతకాలంగా వరంగల్ రామ్ కి ఎంక్లేవ్ లో నివాసం ఉంటున్నారు. గృహిణిగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూనే సుధ మిద్దె తోట సాగు పై దృష్టి సారించారు. క్రిమిసంహారక మందుల ఉపయోగంతో పండించిన కూరగాయలు, పండ్లకు దూరంగా ఉంటూ ఆరోగ్యాన్ని పరిరక్షి ంచుకోవాలనే ఆలోచనతో రూఫ్ గార్డెనింగ్ ప్రారంభించారు. ఆర్గానిక్ విధానంలో మామిడి, జామ, అంజీర్, డ్రాగన్ ఫ్రూట్, నారింజ, అరటి తో పాటు పలు రకాల పండ్లు, కూరగాయలు, ఆకుకూరల సాగుకు శ్రీకారం చుట్టారు. అనతి కాలంలోనే ఈ సాగు పై పట్టు సాధించి ఎంతోమంది దృష్టిని ఆకర్షించారు. ప్రత్యేకతను సంపాదించుకొని అభినందనలు అందుకున్నారు. తొలుత వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మిద్దె తోట సాగుపై సుధ అవార్డు అందుకున్నారు. కాగా రైతు నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు జిల్లా కొర్నెపాడు లో ఈనెల 21న నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సుధ రైతు నేస్తం మిద్దెతోట పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు చేతుల మీదుగా సుధకు మేమేంటో అందజేసి శాలువాతో సన్మానించారు. మిద్దె సాగులో దిట్టగా నిలిచిన సుధ ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన తన భర్త యాకుబ్ రెడ్డి సహకారంతో సాంప్రదాయ ఎరువుల వాడకంతో మిద్దె తోట సాగు వైపు దృష్టి సారించి విజయం సాధించినట్లు తెలిపారు.



# ప్రజా పాలన బడ్జెట్ అన్ని వర్గాల అభివృద్ధికి పెద్దపీట

పరకాల మార్చి 22 (ప్రభాతవార్త)

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 202627 బడ్జెట్ ప్రజా పాలనకు ప్రతిబింబంగా నిలిచిందని మాజీ ఎంపీపీ,జడ్పీటీసీ పాడి కల్పనాదేవి ప్రతాప్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజలు పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా బడ్జెట్ రూపుదిద్దుకుందని తెలిపారు. అసెంబ్లీలో ఆర్థికశాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ లో ఆరు గ్యారంటీల అమలు, సంక్షేమ పథకాలు, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, భూ భారతి చట్టం అమలు, కొత్తగా రెండు లక్షల మందికి పింఛన్లు, వైద్యవిద్య రంగాల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు . గత బీఆర్ఎస్ ప్రభుత్వంలా అంకెల్లో గారడీ చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో చేసి చూపిస్తుందని అన్నారు. ప్రతిపక్షాలు ఈ బడ్జెట్ ను చూసి ఓర్చుకోలేక విమర్శలు చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా మార్చకుండా అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు . కెసిఆర్ పాలనలో చేసిన అప్పులను చెల్లిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగితే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు ఈ బడ్జెట్ కు మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు

## బడ్జెట్‌లో జర్నలిస్టుల ప్రస్తావనే లేదు

పరకాల మార్చి 22 (ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 202627 బడ్జెట్‌లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంబంధించి ఒక్క ప్రస్తావన కూడా లేకపోవడం దారుణమని టీఎంజేఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్, రాష్ట్ర అధికారి ప్రతినిధి పెండెల సుమన్ ఒక ప్రకటన లో తెలిపారు.సమాచార శాఖను పూర్తిగా మరిచిపోయిన ప్రభుత్వం, మీడియా అకాడమీ గురించి కూడా ఒక్క మాట ప్రస్తావించలేదని విమర్శించారు.బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు లేకుండా జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలు ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. ఇండ్ల స్థలాల కేటాయింపు, డిజిటల్ హెల్త్ కార్డులు, మహిళా జర్నలిస్టుల సమస్యలపై కూడా ఎలాంటి చర్చ లేకపోవడం అన్యాయమని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం అక్రిడిటేషన్లు కూడా ఇవ్వకపోవడం బాధాకరమని చెప్పారు రెండేండ్లుగా అక్రిడిటేషన్ గడువును పొడిగిస్తూ పోతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తున్న మీడియాను పూర్తిగా విస్మరించడం ఆందోళన కలిగిస్తున్నదని వివరించారు. ఉత్తమ జర్నలిస్టు అవార్డుల ప్రస్తావన కూడా బడ్జెట్‌లో లేకపోవడం నిరాశ కలిగించిందన్నారు. ఇండ్ల స్థలాల కేటాయింపుపై ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని కూడా బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం జర్నలిస్టుల్లో తీవ్ర ఆవేదన, ఆందోళనకు దారితీసిందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల్లో బడ్జెట్‌పై తీవ్ర అసంతృప్తి ఉందని, మీడియాపై నిర్లక్ష్యాన్ని తక్షణమే సరిదిద్దాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## మానవ మనుగడకు నీరు ప్రాణాదారం

ప్రతి బొట్టు సంరక్షణే భవిష్యత్తుకు భరోసా

ఆత్మకూరు, ప్రభాతవార్త మార్చి 22:



నీరు మానవ మనుగడకు ప్రాణాధారమని, ప్రతి నీటి బొట్టును సంరక్షించడం ద్వారానే భవిష్యత్ తరాలకు భరోసా కల్పించవచ్చని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి నీటి బొట్టు అమూల్యమని, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా భవిష్యత్‌లో నీటి కొరతను నివారించవచ్చని తెలిపారు. చెరువులు, అడవులను పరిరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా అందుతున్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ నీటి వనరుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. కలెక్టర్ చాహత్ బాజ్ పాయి జిల్లాలో తాగునీటి సరఫరా నిరంతరం కొనసాగించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, మిషన్ భగీరథ ఈఈ గాయత్రి, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ దేవేంద్ర తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమమే లక్ష్యంగాకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి

గీసుగొండ ప్రభాతవార్త.



తెలంగాణ పేద ప్రజల సంక్షేమ మే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందనిపార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మంత్రి తెలిపారు.మహిళా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని మంత్రి సీతక్క అన్నారు.ఆదివారం గీసుగొండ మండలం కొనాయమాకుల రైతు వేదికలో గీసుకొండ లోని 15,16,17వ డివిజన్ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈరోజు 58 మంది లబ్ధిదారులకు 58 లక్షల 6728వేల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను ,46 మంది లబ్ధిదారులకు 16లక్షల 18వేల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశామన్నారు. పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తోందని, ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా, మండల ప్రభుత్వ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## తిరుమలగిరి సర్పంచికి హర్ ఘర్ జల్ ప్రశంసా పత్రం

ఆత్మకూరు, ప్రభాతవార్త మార్చి 22:

జాతీయ జల దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు మండలంలోని తిరుమలగిరి గ్రామానికి హర్ ఘర్ జల్ ప్రశంసా పత్రం అందజేశారు. గ్రామీణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా ఈ సందర్భంగా సర్పంచి బూర దేవేంద్రను శాలువాతో సన్మానించారు. తిరుమలగిరి గ్రామంలో వందశాతం ఇంటింటికీ నల్లాల ద్వారా తాగునీరు అందుతున్నదని, వాటి నిర్వహణ సక్రమంగా జరుగుతున్నదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. గ్రామ ప్రజలు పూర్తిగా నల్ల నీటితోనే తమ తాగునీటి అవసరాలను తీర్చుకుంటున్నారని ఆమె అన్నారు.గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే ప్రతి ఒక్కరూ నీటిని వృథా చేయకుండా, వర్షపు నీటిని సంరక్షిస్తూ భవిష్యత్ తరాలకు నీటి సమస్యలు తలెత్తకుండా బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి సీతక్క, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సూచించారు.

## భద్రకాళి అమ్మవారికి లక్ష గులాబీ పూలతో లక్ష పుష్పార్చణ

భద్రకాళి అమ్మవారి దర్శనానికి పోటెత్తిన జనం



మార్చి 22, (ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ది గాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవములు నాల్గవ రోజుకు చేరుకున్నాయి. నాల్గవ రోజు కార్యక్రమాలలో (దివి:22032026 ఆదివారం) భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపబడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జప హోమార్చనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష గులాబీ పులతో లక్షపుష్పార్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. ఆదివారం లక్షపుష్పార్చన కార్యక్రమానికి కరీంనగర్ వాస్తవ్యులు, మైనింగ్ వ్యాపారవేత్తలు డా॥ శ్రీనివాస్ బాల జననీ దంపతులు వ్యవహరించారు. ఆదివారం కూడా కావడంతో భక్తులు సుదూర ప్రాంతాల నుండి ఆలయమునకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు సత్వర దర్శన ఏర్పాట్లు దేవాలయ చైర్మన్ డా॥ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్త శ్రీ తౌనుపునూరి వీరన్నలు పర్యవేక్షించారు.

## కావేరి సీడ్స్ అధినేత భాస్కర్ రావు ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత ఆరోగ్య శిబిరాలు



భీమదేవరపల్లి: మార్చి 22 (ప్రభాతవార్త)

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్, భీమదేవరపల్లి లో మహిళలకు ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు కావేరి సీడ్స్ అధినేత భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరానికి కావేరీ సీడ్స్ అధినేత గుండవరపు భాస్కర్ రావు, గుండవరపు పవన్ బాబు, లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.చల్మెడ హాస్పిటల్ నుండి వచ్చిన వైద్య బృందం దాదాపు గట్ల నర్సింగాపూర్ లో 598, భీమదేవరపల్లి లో 422 మహిళలకు టెస్టులు చేసి మందులు అందించడం జరిగింది. ఉచిత వైద్య శిబిరాన్ని గట్ల నర్సింగాపూర్ ,భీమదేవరపల్లి గ్రామాల సర్పంచులు బొల్లంపల్లి అజయ్ కుమార్, మాచర్ల కుమారస్వామి ఏర్పాటుచేసిన భాస్కర్ రావు, వారి సతీమణి వనజా దేవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల ప్రజ ప్రతినిధులు, పార్టీల నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్త్యాలపల్లి లో మహిళా అదృశ్యం

.దామెర మార్చి 22, ప్రభాతవార్త



దామెర మండల పరిధిలోని ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన శాతరాశి రమేష్ కూతురు శాతరాశి శ్రీవాణి, వయస్సు: 25 సం"లు,అను మహిళ తేది: 2103 2026 న సాయంత్రం సుమారు 6.00 గంటల నుండి వారి ఇంట్లో కనిపించడం లేదని, కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.ఆమె ఆచూకీ కోసం వెతికినా కనిపించలేదని ఆమె తల్లి శాతరాశి జయ ఫిర్యాదు మేరకు దామెర ఎస్సై కొంక అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆమె ఎత్తు 5 అడుగుల, తెలుపు రంగులో ఉండి గుండ్రటి ముఖం కలిగి ఉంటుంది. ఇంట్లో నుండి వెళ్ళే సమయంలో పసుపు రంగు టాప్, తెలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నది. ఆమె ఆచూకీ తెలిసిన వారి ఈ క్రింది నెంబర్లకు సమాచారం తెలుపగలరు. ఎస్సై దామెర 8712685228పీస్ దామెర 8712685020

# 24 ఏళ్ల తర్వాత ఒక్కటైన పూర్వ విద్యార్థులు

వర్ధన్నపేట/మార్చి 22 ప్రభాత వార్త

కాలం వెనక్కి వెళ్ళింది.. జ్ఞాపకాలు చిగురించాయి.. పాత స్నేహాలు మళ్ళీ పలకరించాయి. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం 20002001 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత వేడుకగా జరిగింది. సుమారు రెండు దశాబ్దాల (24 ఏళ్ల) సుదీర్ఘ విరామం తర్వాత ఒకే చోట కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది.

**గురుభక్తి చాటుకున్న విద్యార్థులు**

ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన నాటి ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించారు. గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి, వారి కి పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. చిన్ననాటి అల్లరి, పాఠశాల రోజుల్లోని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు.

**పాఠశాల అభివృద్ధికి ప్రతిజ్ఞ**

పూర్వ విద్యార్థులు దోపతి అశోక్, సుధాగాని శివ కుమార్, ఆరెల్లి సతీష్ తదితరులు మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించిన తమ పాఠశాల పట్ల కృతజ్ఞతను చాటుకున్నారు. తామంతా ఇప్పుడు వివిధ రంగాల్లో స్థిరపడ్డామని, మాతృ సంస్థ అయిన పాఠశాల అభివృద్ధికి , సామాజిక సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

పాత స్నేహితుల పలకరింపులు, సెల్ఫీలు, భోజనాలతో పూర్వ విద్యార్థుల కలయికతో పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది.



# శ్రీ శిరిడి సాయి పరపతి సంఘం అధ్యక్షుడిగా అచ్చి వెంకటరమణ ఎన్నిక

వర్ధన్నపేట/మార్చి 22 ప్రభాత వార్త

వర్ధన్నపేటలోని శ్రీ శిరిడి సాయి పరపతి సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం ఉత్సాహభరితంగా ముగిసింది. సంఘం 30వ సర్వసభ్య సమావేశం సందర్భంగా నిర్వహించిన ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా అచ్చి



వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా దొమ్మటి భానుచందర్ ఎన్నికయ్యారు.

సంఘంలోని మొత్తం 95 మంది సభ్యుల సమక్షంలో ఈ ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. అధ్యక్ష పదవికి నిర్వహించిన ఓటింగ్‌లో అచ్చి వెంకటరమణ తన ప్రత్యర్థిపై భారీ మెజారిటీతో విజయం సాధించారు. దొమ్మటి భానుచందర్ అభ్యర్థిత్వానికి ఎవరూ పోటీ లేకపోవడంతో, సభ్యులందరూ ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పరపతి సంఘం బలోపేతానికి, సభ్యులందరి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి మరింత ఊతం..

## శాయంపేటలో మూడు సీసీ రోడ్ల ప్రారంభం

గీసుగొండ, మార్చి 22 ప్రభాతవార్త.

గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి మరో అడుగు పడింది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సౌజన్యంతో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన మూడు నూతన సీసీ రోడ్లను శాయంపేట గ్రామంలో శుభారంభం చేశారు. కొబ్బరికాయ కొట్టి రోడ్ల నిర్మాణ పనులను



అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష ్యంగా ఈ పనులు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. రోడ్ల నిర్మాణం పూర్తయితే గ్రామంలో ప్రయాణ సౌలభ్యం పెరగడంతో పాటు అభివృద్ధికి మరింత దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాలి యాకయ్య, ఉప సర్పంచ్ ఊరుగొండ అనిత మురళి, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చాడ కొమురి రెడ్డి, గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జాల రమేష్ పాల్గొన్నారు. అలాగే వార్డ్ సభ్యులు గాలి అనిల్, కొంగర సారిబాబు, సుదమళ్ళ పవన్, తాళ్లపెల్లి చంద్రమోహన్, మాజీ ఎంపీటీసీ కాగిత బిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ జూల చంద్రమోహన్, కాంగ్రెస్ నాయకులు దాడి శివ, నీరటి కుమారస్వామి, ముంత ప్రకాశ్, పొక్కుల సదానందం, గ్రామస్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# మండలంలో ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ పర్యటన

## పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్న నాయకుడు

కొత్తగూడ మార్చి 22 ప్రభాత వార్త :

మండలంలో ఎస్. ప్రవీణ్ కుమార్ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. పర్యటనలో మాట్లాడుతూ ఓ ఎస్ డి!!!గా ప్రవీణ్ కుమార్ గతంలో ఈ ప్రాంతంతో తనకు ఉన్న విడదీయలేని అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఇక్కడి కొండలు, కోనలు ప్రజల జీవనశైలి తనకు ఎంతో ఇష్టమని, గతంలో ఇక్కడ గడిపిన రోజులు మరువలేనివని ఆయన భావోద్వేగంతో మాట్లాడారు. గురుకులాల అభివృద్ధికి ని ం ం త ం ం ా కూచ్చేశానన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా!!!బి. ఆర్. ఎస్ పార్టీ



శ్రేణుల్లో ఉత్సాహం నింపుతూ, ప్రజా సమస్యల పై పోరాటమే లక్ష ్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకం స్థానిక ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, కొత్తగూడ మండల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, పార్టీ అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్, ఈసం సమ్మయ్య, కల్తీ సురేందర్, వెలుసోజు వెంకట నారాయణచారి, కోనాపురం మాజీ ఎంపిటిసి లింగన్న, మహేందర్, నరేష్ ఉన్నారు.

# శ్రీవిద్య మరణంపై సీఎం స్పందించాలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 22 ప్రభాతవార్త :

ఇటీవల యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యంవల్ల ఆత్మహత్య చేసుకున్న శ్రీవిద్య కుటుంబాన్ని ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం బానిగండ్లపల్లిలో ఆమె కుటుంబాన్ని కలిసి ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీవిద్య తల్లి మాట్లాడుతూ తోటి సీనియర్స్ వేధింపులు భరించలేక యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యంగానే ఆత్మహత్య చేసుకున్నదని వాపోయారు. తనకూతురు ఆత్మహత్యకు కారుకులైన



ప్రతీఒక్కరికి చట్టపరంగా శిక్షపడేంత వరకు పోరాటం చేస్తానని నాకు మీ కె.యూ విద్యార్థి సంఘాలు అండగా ఉండాలని కోరారు. అదేవిధంగా నాబిడ్డకు జరిగినట్టు ఏ బిడ్డకు అన్యాయం జరవద్దని దీనికి కారకులైన యూనివర్సిటీ నిర్లక్ష్యం అధికారులపైన కూడా రాష్ట్ర గవర్నర్ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ శ్రీవిద్యకు జరిగింది ముమ్మాటికి అన్యాయమేనని, దానికి పరోక్షంగా యూనివర్సిటీ నిర్లక్ష్యపు అధికారులే అన్నారు. అనంతరం ఆమెతల్లికి ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మంద భాస్కర్, బొట్ల మనోహర్, కుమ్మరి శ్రీనాథ్, కడదారపు నవీన్, కన్నూరి నాగరాజ్, లంక రాజగోపాల్, మాచర్ల శరత్‌చంద్ర, జాడి సోమేష్, మట్టెడ కుమార్, సుమన్ పాల్గొన్నారు.

# పీడీఎస్‌యు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 22 ప్రభాతవార్త :

భారత జాతీయోద్యమ వీరులైన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా ఈనెల23 నుండి 30వ తేదీవరకు స్మారక వారోత్సవాలను ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విస్తృతంగా నిర్వహించాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు పిలుపునిచ్చారు. ఆదివారం పి.డి.ఎస్.యు వరంగల్, హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కోరుతూ కాకతీయ యూనివర్సిటీ మొదటిగేటు నుండి రెండవగేటు వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ షాహిద్ భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల పోరాట తెగువను స్ఫూర్తిగా తీసుకొని నేటి విద్యార్థి, యువత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకోసం, సామ్రాజ్యవాద కార్పొరేట్ పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. వరంగల్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, యూనివర్సిటీ నాయకులు వంశీ, అశోక్‌నాయక్, అనిల్, అరుణ్, వీరన్న, మాన్‌సింగ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# షాహిద్ దివాస్ సేవా కార్యక్రమం

వరంగల్ సిటి మార్చి22 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ మేరా యువ భారత్ఖి (మై భారత్) వరంగల్ కేంద్రం ఆధ్వర్యంలో నేడు ఖిషాహిద్ దివాస్ఖి(అమరవీరుల దినోత్సవం)ను ఘనంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మార్చి23(1931)న దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ ల త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరింటెండెంట్ బానోతు దేవీలాల్ ఆదేశాల మేరకు ఆదివారం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాల ఆవరణలో ముందస్తుగా శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే దేశభక్తి ప్రతిజ్ఞ చేయించారు. నా భారత్ నా బాధ్యత ఈ నినాదంతో జిల్లావ్యాప్తంగా శ్రమదానం, పాదయాత్రలు నిర్వహిస్తున్నమని, యువతకు స్ఫూర్తి సేవా కార్యక్రమాల ద్వారా అమరవీరులకు నివాళులర్పించి, యువతలో దేశభక్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ బానోత్ దేవీలాల్‌తో పాటు వాలంటీర్లు వెల్దండ సురేష్, దోమల నవీన్ యాదవ్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



